జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
విలేకరులు కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
కొత్తవారికి అవకాశం కల్పించబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు:
6300015804, 8886911944, 8919820678

సంపుటి 4 సంచిక 158 హైదరాబాద్, మార్చి 27 శనివారం 2021 8 పేజీలు వెల : 5.00

కేంద్రం, ఆప్ మధ్య మరో వివాదం

ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలకు కత్తెర వేసి వాటిని లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెట్టాలనుకుంటున్న కేంద్ర ప్రభుత్వం తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నది. కేంద్ర ప్రభుత్వం, ఆప్ ప్రభుత్వం మధ్య మరోసారి వివాదం రేగుతోంది. ముఖ్యంగా ఢిల్లీ ప్రభుత్వం లేదా క్యాబినెట్ ఎటువంటి నిర్ణయం తీసుకున్నా దానిని అమలుచేయడానికి ముందు లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. ఈ బిల్లును తీవ్రంగా ఖండించిన అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం.. ఇది పూర్తిగా రాజ్యాంగవిరుద్ధమని, ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడింది. ప్రభుత్వం ఏ విధానపరమైన నిర్ణయం తీసుకున్నా దానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం ఉండాలనేది 'ద గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (అమెండ్‌మెంట్) బిల్లు' ప్రధాన అంశం. వివాదాస్పద జీఎన్‌సీటీడీ సవరణ బిల్లును లోక్‌సభ సోమవారం ఆమోదించగా, రాజ్యసభలో దీనిపై బుధవారం తీవ్ర వాగ్వాదాలు కొనసాగాయి. సభ పలుమార్లు వాయిదా పడింది. బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే సహా విపక్ష నేతలు డిమాండ్ చేశారు. బిల్లు ప్రకారం.. లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం ఉంటేనే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. ఈ బిల్లు చట్టమైతే ఢిల్లీ శాసనసభ నామమాత్రమే. ప్రజావోదం పరిహాసానికి గురవుతుంది. భారత్ ప్రజాస్వామిక దేశం. ప్రజలు ఎన్నుకున్నవారే పాలన సాగించాలి. అదే రాజ్యాంగ స్ఫూర్తి. అందుకే ప్రజలతో ఎన్నికైన ప్రభుత్వం ఉన్నచోట గవర్నర్ల అవసరం లేదన్న చర్చ రాజ్యాంగ రచన సమయంలో జరిగింది. అలాంటిది ఓ ప్రాంతంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వం పాలన సాగిస్తుండగా ఆ ప్రాం తంపై అధికారాలను అక్కడి ప్రజలకు ఏ మాత్రం సంబంధం లేని ఒక వ్యక్తికి ఎలా కట్టబెడతారు? ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం కాదా? మా ప్రాంతంపై నిర్ణయాధికారం మాకే ఉండాలన్న ఢిల్లీ ప్రజల డిమాండ్‌తోనే 1991లో ఢిల్లీకి ప్రత్యేక హోదా కల్పిస్తూ శాసనసభను ఏర్పాటు చేశారు. ఢిల్లీ భౌగోళిక స్వరూపం, దేశ రాజధానిగా దానికి ఉన్న ప్రాముఖ్యం దృష్ట్యా ఆ ప్రాంతంపై కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలు ఉండవచ్చు. అందుకే పోలీసు వ్యవస్థ, శాంతిభద్రతలు, ఢిల్లీ భూభాగంపై చట్టాలు చేసే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెట్టారు. ఈ అధికారాలు లెఫ్టినెంట్ గవర్నర్‌కు రాజ్యాంగబద్ధంగా సంక్రమించాయి. దీంతోపాటు ఢిల్లీ ప్రభు త్వం తీసుకొన్న నిర్ణయాలను రాష్ట్రపతి పరిశీలనకు పంపే అధికారం రాజ్యాంగంలోని 239 ౦౦(4) ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉన్నది. దీన్ని సాకుగా తీసుకొని ప్రతి నిర్ణయాన్నీ రాష్ట్రపతి పరిశీలనకు పంపడం, పథకాల అమలును నిలిపివేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే అభ్యంతరాలను వ్యక్తంచేస్తున్నారు. లెఫ్టినెంట్ గవర్నర్‌కు విశేషాధికారాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమంటూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఇదివరలో వారంపాటు ధర్నా నిర్వహించారు. ఈ వివాదం సుప్రీంకోర్టుకు కూడా వెళ్లింది. 2018లో ఈ అంశంపై సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నొక్కిచెప్పింది. లెఫ్టినెంట్ గవర్నర్ ప్రతీ అంశంలో జోక్యం చేసుకోవద్దని ఆదేశించింది. విధానపరమైన నిర్ణయాలపై రాష్ట్రపతి పరిశీలన కోరడం–నిబంధనను కూడా తప్పనిసరి పరిస్థితుల్లోనే అనుసరించాలని సూచించింది. ప్రజల విశ్వాసంతోనే ప్రభుత్వం నెలకొని ఉన్నదన్న విషయాన్ని మర్చిపోవద్దని గుర్తుచేసింది. కేంద్రం, ఢిల్లీలోని ఇతర కేంద్రపాలిత ప్రాంతాల మాదిరిగా రాజధాని ఢిల్లీ మారడానికి ఈ బిల్లు మార్గం సుగమం చేస్తుందని రాజకీయ వర్గాలు తెలిపాయి. అయితే, ఆప్ ప్రభుత్వం మాత్రం తమ పనితీరును నిర్వీర్యం చేసేలా రూపొందించారని ఆరోపిస్తోంది. బిల్లులో పేర్కొన్న అంశాల ప్రకారం.. ఎన్నికైన ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడానికి ముందు ఎల్జీకి సమర్పించాల్సిన ప్రతిపాదన లేదా విషయాలు ఏమిటనే దానిపై అస్పష్టతను తొలగించడమే దీని లక్ష్యం. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి జి కిషన్‌రెడ్డి ఈ బిల్లును లోక్‌సభ ముందుంచారు. సుప్రీంకోర్టు ఇచ్చిన రెండు తీర్పుల తర్వాత సందిగ్ధతను తొలగించడానికే కేంద్రం ఈ బిల్లు తీసుకొచ్చిందని విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి. కేంద్రం నిర్ణయంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీ ప్రజలు బీజేపీని తిరస్కరించడంతో ఈ బిల్లు ద్వారా తమ ప్రభుత్వానికి అధికారాలను పూర్తిగా తొలగించడానికి సిద్ధమయ్యిందని ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. అయినా కేంద్రం ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను తగ్గిస్తూ తాజా బిల్లును తీసుకువచ్చింది. ఈ పరిణామం న్యాయవ్యవస్థను కూడా కాదని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడమే.

రాష్ట్రంలో లాక్‌డౌన్ విధించం:కేసీఆర్

హైదరాబాద్,మార్చి 26, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో లాక్‌డౌన్ విధించం అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శాసనసభ వేదికగా ప్రకటించారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. లాక్‌డౌన్ అనేది పెట్టం. పరిశ్రమల మూసివేత ఉండదు. ఇప్పటికే చాలా దెబ్బతిన్నాం. కరోనా నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటిస్తే కరోనాను నియంత్రించొచ్చు. బాధతోనే స్కూళ్లను మూసివేశాం అని సీఎం స్పష్టం చేశారు. విద్యాసంస్థలను తాత్కాలికంగానే మూసివేశామన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. కరోనా విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం భేష్‌గా ఉంది. టెస్టుల సంఖ్యను పెంచాం. నిన్న ఒక్కరోజే 70 వేలు టెస్టులు చేశారు. పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలకు తాత్కాలికంగా సెలవులు ప్రకటించాం. సినిమా థియేటర్ల యాజమాన్యాలకు కొన్ని వెసులుబాట్లు కల్పించి%ూ% కేంద్రం నిబంధనలకు అనుగుణంగా థియేటర్లను ఓపెన్ చేశాం. కరోనా వల్ల మనం ఒక్కరం కాదు.. ప్రపంచం దేశం కూడా చాలా సమస్యలను ఎదుర్కొంటుంది. కరోనా ఎవరికీ అంతుబట్టకుండా సంవత్సర కాలంగా ప్రపంచాన్ని వేధిస్తోంది. అన్ని దేశాల జీడీపీలు కుప్పకూలాయి. జీడీపీలో మనం మెరుగ్గా ఉన్నాం. అనేక రాష్ట్రాలు మైనస్‌లో ఉన్నాయి. 10.85 లక్షల మందికి వ్యాక్సినేషన్ ఇచ్చాం. వ్యాక్సిన్ ఇచ్చే అంశం కేంద్రం పరిధిలో ఉంది. డోసుల తయారీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం రాష్ట్రాలకు సమానంగా పంపిణీ చేస్తోంది. వ్యాక్సినేషన్‌కు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అని సీఎం తెలిపారు.

రాజన్న కోసం నిలబడ్డా.. తెలంగాణ కోసం పోరాడతా:షర్మిల

హైదరాబాద్,మార్చి 26, ప్రజాపాలన ప్రతినిధి: "రాజన్న కోసం నేను నిలబడతా.. తెలంగాణ ప్రజల కోసం నేను పోరాడుతా" అంటూ లోటస్ పాండ్ వేదికగా వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా అభిమానులతో షర్మిల శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం జరిపారు. అనంతరం మాట్లాడిన ఆమె.. పచ్చటి అడవులు, కుంతాల జలపాతం, తెలంగాణ కాశ్మీర్ మన ఆదిలాబాద్ జిల్లా అని అభివర్ణించారు. జల్ జమీన్ జంగల్ పేరుతో నిజాంకి చుక్కలు చూపిన కొమురం భీం పుట్టిన గడ్డ మన ఆదిలాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామ చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదిలాబాద్ జిల్లా వాసి అని, ఉద్యమాన్ని నడిపిన కోదండరామ్ పుట్టిన గడ్డ అన్నారు. జలియన్ వాలా బాగ్‌ను తలపించే ఇంద్రవెల్లి ఘటన ఇంకా మనలను రగిలిస్తూనే ఉందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి వైఎస్సార్ అని గుర్తు చేశారు. **(మిగతా 3లో..)**

హరీష్ వర్సెస్ బండి సంజయ్

హైదరాబాద్,మార్చి 26, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో టీఆర్ఎస్–బీజేపీ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం నడుస్తోంది. బీజేపీ నేతలు ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడుతున్నారు. ముఖ్యంగా సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్?ను టార్గెట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు– బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మధ్య మాటల తుటాలు పేలుతున్నాయి. ఈ ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించుకుంటున్నారు. తాజా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం తర్వాత బీజేపీపై మంత్రి హరీష్ రావు దూకుడు పెంచారు. దేశభక్తి సరే.. స్వరాష్ట్రంపై మీ భక్తి ఏదీ? అంటూ బండి సంజయ్ ను ప్రశ్నించారు. హరీష్ వ్యాఖ్యలకు సంజయ్ కౌంటరిచ్చారు. ఉద్యమ సమయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకున్న హరీష్ రావుకు అగ్గిపెట్టె ఎందుకు దొరకలేదంటూ సంజయ్ ఎద్దేవా చేశారు. అగ్గిపెట్టె ఎందుకు దొరకలేదనే దానిపై సీబీఐ విచారణ జరిపించాలని సంజయ్ డిమాండ్ చేశారు. శ్రీకాంతాచారికి దొరికిన అగ్గిపెట్టె..హరీష్ రావుకు దొరకదా..? అని ప్రశ్నించారు. హరీష్ అంటేనే అబద్దాలకు కేరాఫ్ అడ్రస్?గా మారారని విమర్శించారు. దుబ్బాకలో అబద్ధాలు మాట్లాడినందుకే హరీష్ వీపు సాఫ్ అయిందని ఎద్దేవా చేశారు. శాసనసభలో లేని వ్యక్తి గురించి విమర్శలు చేయకూడదని సీనియర్?గా చెప్పుకున్న హరీష్ రావుకు తెలియదా?..అంటూ ప్రశ్నించారు. ప్రాజెక్టుల పేరుతో తెలంగాణ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని, ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోన్న ప్రాజెక్టులను అడ్డుకోవాలని మాత్రమే లేఖ రాశానని సంజయ్ తెలిపారు. "అన్ని అనుమతులు వచ్చేవరకూ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వొద్దని, ఇందుకోసం తెలంగాణకు మాత్రమే వర్తించేలా **(మిగతా 3లో..)**

సాగునీటి ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెరగాలి:మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్,మార్చి 26, ప్రజాపాలన ప్రతినిధి:ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి చేయాలని అటవీ, పర్యావరణ శాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సీయం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్ట్ ల పనుల ప్రగతిపై పలువురు ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్ పర్సన్లు, జడ్పీ చైర్మన్, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. చనాక– కొరాట, లోయర్ పెన్ గంగా, ప్రాణహిత, నీల్వాయి, జగన్నాథపూర్, కుమ్రం భీం, కుఫ్టీ ప్రాజెక్ట్ లు, చెన్నూర్ లిఫ్ట్ ఇరిగేషన్, ప్యాకేజీ 27 %డ% 28, సదర్మాట్ బ్యారేజీ, కడెం ప్రాజెక్ట్ పనులు, చెక్ డ్యాం నిర్మాణాలపై ఈ సమావేశంలో సమగ్ర చర్చించారు. జిల్లాలోని ప్రాజెక్ట్ లు, చెక్ డ్యాంలు, పంపుహౌజులు, లిఫ్టులు, కాల్వల నిర్మాణ పురోగతిని అధికారులు వెల్లడించారు. తమ నియోజకవర్గంలోని సాగునీటి అవసరాలు, చేపట్టాల్సిన పనులపై ప్రజాప్రతినిధులు సమావేశంలో వివరించారు. **(మిగతా 3లో..)**

పూలే - అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేద్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(An Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆశయాలు

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. మహిళలందరికీ అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన 50% రిజర్వేషన్స్ కల్పించుట.
2. మీరెంత జనాభా ఉంటే మీకు అంత రిజర్వేషన్ అనే నినాదంతో జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు చట్టపరమైన రిజర్వేషన్స్ కల్పించుట.
3 చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
4. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI Act) పరిధిలో ఉంచుట.
5. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతాకులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తి, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
6. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
7. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్సియల్ స్కూల్స్‌గా మార్చి అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
8 రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
9. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
10 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలు) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
11. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
12. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీధులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
13. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేధించుట.
14. మతం మారినా కులం మారదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
15. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
16. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌలిక వసతులు కల్పించి, వాటిని అర్హులకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
17. భూమిలేని ముస్లింలకు, క్రిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
18. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
19. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
20. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చే సమోన్నతమైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
21. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను సొమ్ము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
22. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటీ చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
పూలే-అంబేద్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్, జై పూలే, జై భారత్

బెల్లంపల్లి లో భారత్ బందు పాక్షికం

బెల్లంపల్లి మార్చి 26 ప్రజాపాలన : కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని అఖిలభారత కిసాన్మోర్చా ఇచ్చిన భారత్ బందు పిలుపు మేరకు ప్రతిపక్ష పార్టీల ఆ ధ్వర్యములో శుక్రవారం నాడు బెల్లంపల్లి లో బందు పాక్షికంగా జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెసు పార్టీ నాయకుడు గెల్లి జయరాం మాట్లాడుతూ బి. జె. పి. తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని గత నాల్గు నెలలుగ ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో రైతులు చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం స్పందించకపోవడం హేయమైన చర్యగా భావిస్తూ ఇ చ్చినపిలుపు మేరకు బందుకు మద్దత్తు తెలుపుతున్నామని అన్నారు. ఇప్పటికైనా రైతుల డిమాండ్లు ఐన నూతన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ బిల్లులనురద్దుచేయాలని, ప్రయివేటి కరణ,కార్పొరేటికరణ విధానాలను విరమించుకోవాలని, లేబర్ కోడ్లనురద్దుచేయాలని,లేని పక్షంలో రానున్న రోజుల్లో అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటాల్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. బందు ఉదయం నుండి మధ్యాహ్నం 12గంటలవరకు స్తానిక వాణిజ్య వ్యాపార వర్గాలు బందులో పాల్గొన్నారు. ఆటోలు,ఆర్ టీ సి బస్సు లు. బ్యాంకులు యధావిధిగా పనిచేసాయి,ఈ బందుకు ప్రతిపక్ష పార్టీల నాయకులు గెల్లి జయరాం కాంగ్రెస్, సి పి ఐ నాయకుడు గుండా చంద్రమాణిక్యాం, టి డి పి అ మానుల్లాఖాన్,ఇఫ్ట్ నాయకుడు చాంద్ పాషా, ఎం సి పి ఐ యూ. నాయకుడు. సబ్బని కృష్ణ పాల్గొన్నారు.

మున్సిపాలిటీల పట్టణ ప్రగతి మరియు పలు అభివృద్ధి పై కలెక్టర్ జూమ్ మీటింగ్

రవి గుగులోతు ఐ.ఏ.ఎస్.

జగిత్యాల, మార్చి 26 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలో జరుగుతున్న పట్టణ ప్రగతి మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల పనుల పురోగతి పై జూమ్ సమావేశం నిర్వహించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

వరలక్ష్మి ఎలక్ట్రికల్ వర్క్ దుకాణం ప్రారంభం

మధుర మార్చి 26 ప్రజా ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వారి ఆర్థిక సహాయంతో మధిరలోని వాసవి థియేటర్ వద్ద ఉన్న బేకరీ షాప్ పక్కన శ్రీ కప్పగంతు కోటేశ్వర రావు శర్మ గారి లిశ్రీ వరలక్ష్మి ఎలక్ట్రికల్ వర్క్లి దుకాణాన్ని పరిషత్ అధ్యక్షులు శ్రీ వేమవరపు వేంకటేశ్వర శర్మ గారి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శర్మ గారు మాట్లాడుతూబ్రాహ్మణులకు ఇతోధికంగా సహాయం చేస్తున్న సీఎం కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈరోజు న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీ భైరవభట్ల శ్రీనివాసరావు గారు, సెక్రెటరీగా అవ్వా విజయలక్ష్మి గారిని ఎన్నుకోవటం పట్ల బ్రాహ్మణ పరిషత్ తరుపున శర్మ గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివరాజు శ్రీనివాసరావు గారు, కప్పగంతు పట్టాభిరామ శర్మ గారు, అంకురం శాస్త్రి గారు, బుజ్జి రామ్ గారు, అవధానుల రామకృష్ణ శర్మ గారు, భైరవభట్ల కృష్ణమోహన్ గారు, జక్కేపల్లి మురళీకృష్ణ గారు, వెల్లంకి రాజేంద్ర ప్రసాద్ గారు, హరి రవి శాస్త్రి గారు,ఇంగువ ఉదయ భాస్కర్ శర్మ గారు మరియు జీలుగుల శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు.

ఈ నెల 31లోగా సి.ఎం.ఆర్. పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 26, ప్రజాపాలన :జిల్లాలోని రైస్ మిల్లర్లు ఈ నెల 31వ తేదీ లోగా సి.ఎం.ఆర్. పూర్తి స్థాయిలో ఇచ్చేందుకు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ సాగర్తో కలిసి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ-2020 లో రైస్ మిల్లర్ల వద్ద పెండింగ్లో ఉన్న సి.ఎం.ఆర్. పూర్తి చేయాలని, మొత్తం వేల 132 మెట్రిక్ టన్నుల లక్ష్యానికి గాను ఈ నెల 26వ తేదీ నాటికి 65 వేల 889 మెట్రిక్ టన్నుల సీ.ఎం.ఆర్ డెలివరీ చేసి ఇంకా 9 మంది మిల్లర్ల వద్ద నుండి 4 వేల 243 మెట్రిక్ టన్నులు సరఫరా చేయవలసి ఉందని అన్నారు. ఈ శ్రీనెల 31వ తేదీ లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇకపై గోదాం నుండి ఎలాంటి అదనపు ఆర్డర్లు రానందున సి.ఎం.ఆర. డెలివరీ చేయని రైస్ మిల్లర్లు, సి.ఎం.ఆర్. రేటు ప్రకారము ప్రభుత్వానికి డబ్బులు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నల్యమాను కాంతయ్య, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లాల్సింగ్ తండా లో జోరుగా సాగుతున్న ఇసుక ఫిల్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 26 (ప్రజా పాలన) : నిజామాబాద్ జిల్లా నుండి తెచ్చే ఇసుకలో మట్టిపెళ్లలు కలవడంతో ఇసుకను ఫిల్టర్ చేయడానికి లాల్సింగ్ తండా అడ్డాగా మారింది. వ్యవసాయ పొలాలకు వినియోగించాల్సిన నీటిని ఇసుకను ఫిల్టర్ చేయడానికి వినియోగించి మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతున్న వ్యాపారం. లారీకి ఉన్న టైర్లను అనుసరించి రేటును నిర్ణయించి ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నాడు. వికారాబాద్ మండల పరిధిలోని కొటాలగూడ గ్రామానికి అనుబంధ గ్రామమైన లాల్సింగ్ తండాలో టిఎస్34టిఏ 9909 లారీలోని ఇసుకను శుక్రవారం ఫిల్టర్ చేస్తున్న దృశ్యాన్ని చిత్రీకరణ చేయబడింది. ఇసుకను ఫిల్టర్ చేసే యజమాని ఉరుకులు పరుగులతో ఫిల్టర్ చేసే ప్రదేశానికి వచ్చి పంట పొలాలకు వినియోగించిన అనంతరం నీటిని ఇసుక ఫిల్టర్ కు ఇస్తున్నానని అన్నాడు. ఒక లారీ ఇసుక ఫిల్టర్ చేయడానికి 600 రూపాయలు వస్తున్నాయని వివరించాడు. వాస్తవానికి లారీకి ఉన్న టైర్లను అనుసరించి 1000 రూపాయల నుండి 3000 రూపాయల వరకు వసూలు చేస్తున్నాడని గ్రామస్థులు చెబుతున్నారు. ఒక రోజులో ఒక లారీ నుంచి 3 లారీల వరకు ఇసుకను ఫిల్టర్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మైనింగ్ అధికారులు, రెవెన్యూశాఖ అధికారుల నిఘా లోపం వలన ఇసుకను ఫిల్టర్ చేసే యజమానులకు కాసుల పంట పండుతుంది. ప్రభుత్వానికి రాయల్టీ కట్టకున్నా కడుతున్నామని బూటకపు మాటలతో సర్ది చెప్పడం మరో ఘనకార్యం. మైనింగ్, రెవెన్యూ అధికారులు నిద్ర మత్తు వదిలి కాస్త లాల్ సింగ్ తండా వైపు దృష్టి సారించి అక్రమ మైనింగ్

దందాను అరికడితే ప్రభుత్వ ఖజానా నిండుకుంటుందని గ్రామ ప్రజలు హితవు పలుకుతున్నారు. వికారాబాద్ మండల ఎమ్మార్వో రవీందర్ చరవాణిలో మాట్లాడుతూ ఇసుకను ఫిల్టర్ చేయడానికి ఏ రైతుకు కూడా అనుమతి లేదు ఇవ్వమని వివరణ ఇచ్చారు. ఒకవేళ ఏ రైతు అయినా అక్రమంగా ఇసుకను ఫిల్టర్ చేయడానికి పూనుకుంటే ఇసుకను ఫిల్టర్ చేయిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రశ్నించే గొంతుకు రక్షణ ఏది..?

విలేఖరిని పోన్ లో బెదిరింపులకు గురిచేయడం దుర్మాగమైన చర్య

వీరిపై వెంటనే ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలి

టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్

మందమర్రి మార్చి 26 ,ప్రజాపాలన :భారత రాజ్యాంగానికి నాలుగో స్తంభం గా నిలిచిన పత్రికారంగంలో పనిచేస్తున్న (ప్రశ్నించే గొంతుక) విలేకరులకు తెలంగాణ రాష్ట్రంలో రక్షణ కరువైందని టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. విధినిర్వహణలో ఉన్నటువంటి విలేకరులను బెదిరింపులకు గురి చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వృత్తిరీత్యా ఫోటో సేకరించుకుని వచ్చిన మంచిర్యాల జిల్లా కు చెందిన ప్రజా పాలన బ్యూరో ఇంచార్జ్ వెంకటస్వామి పై జన్నారం మండలానికి చెందిన కొంతమంది అగ్రవర్ణాల రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన సభ్యులు ఫోన్ చేసి చంపుతా అని బెదిరించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. అదేవిధంగా అయనను అసభ్యకర పదాలతో దూషించడం బాధాకరమని దీనిని టిడిపి పార్టీ తరఫున ఖండిస్తున్నామని తెలిపారు. విలేకరిని చంపుతానని బెదిరించి అసభ్యకరంగా మాట్లాడిన వీరిని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్రికా విలేఖరిగా ప్రజల సమస్యల కోసం వెళ్లడం వార్త సేకరించడం అది ప్రతి విలేకరి ఒక వృత్తి ధర్మం అని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో భౌతిక దాడులకు దిగడం, ఫోన్లలో బెదిరింపులు చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే అని అన్నారు. వార్తా సేకరణను అడ్డుకుంటే వాస్తవాలు బయటకు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని నాలుగో స్తంభం. అయిన పత్రిక ను. కాపాడుకొవలసిన బాధ్యత అవసరం అందరిపై ఉందని అన్నారు. చంపుతానని బెదిరింపులు చేసిన వ్యక్తుల పై మంచిర్యాల పోలీసులు స్టేషన్ లో సంబంధించిన విలేకరి ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు స్పందించి వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పత్రిక విలేకరులకు , విలేఖరి వృత్తి కి రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అనేకమంది విలేకరులపై దాడులు జరుగుతున్నాయని ఈ దాడులను తెలుగుదేశం పార్టీ ఖండిస్తుంది అని ఆయన అన్నారు బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి లను కఠినంగా శిక్షించాలని లేని ఎడల జర్నలిస్టుల కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి:ఎస్ఎఫ్ఐ

మంచిర్యాల టౌన్,మార్చి26, ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి ప్రకటించిన తర్వాత జిల్లాలో ఉన్నటువంటి పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22న జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన సభకు హాజరైన ఉపాధ్యాయురాళ్లు ఆ సభా వేదికపై అధికారంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ పార్టీ యొక్క పాటలకు డ్యాన్సులు చేయడం పై అనేక విమర్శలు వస్తున్నాయని డాన్సులు చేసినటువంటి ఉపాధ్యాయురాళ్లు ఆన్ డ్యూటీ లో ఉన్నట్లు తెలుస్తోందాని,మంచి వృత్తి లో ఉన్నటువంటి ఉపాధ్యాయులు ఇలా చేయడం వలన సమాజంలో ఉపాధ్యాయులంటేనే చెడు అభిప్రాయం ఏర్పడుతుందాని. కావున విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, అధికార పార్టీ పాటలకు డాన్స్ చేసిన వారి పై జిల్లా అధికారులు దీనిపై సమగ్ర విచారణ చేపట్టి ఉపాధ్యాయురాళ్లను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేశారు చర్యలు తీసుకోని పక్షంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఏ ఓ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్,మిట్టపల్లి తిరుపతి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు,గోడిసెల పవన్ కళ్యాణ్ జిల్లా నాయకులు,సాయి కిరణ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మిడివెల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి

మార్చి 26
కేంద్రప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలకు నిరసనగా...
రైతన్నా మీ పోరాటానికి మా బాసటగా..
భారత్ బంద్

షాపూర్నగర్లో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ, సిపిఎం నాయకులు

కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యండి.యూనుస్, సిపిఎం మండల కార్యదర్శి కిలుకాని లక్ష్మణ్లు డిమాండ్ చేశారు. రైతు సంఘాల పిలుపు మేరకు భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిపిఎం, సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో షాపూర్నగర్లో షాపులను బంద్ చేయించి రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ రైతు సంఘాల ఆధ్వర్యంలో గత సంవత్సరం నవంబర్ నుంచి ఆందోళన చేస్తుంటే రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయకపోగా ఆందోళన చేస్తున్న రైతులపై పలు విధాలుగా నిర్బంధ ప్రయోగం జరుగుతుందన్నారు. ఈ చట్టం దేశంలో అమలు అయితే రైతు పండించిన పంటలు అమ్ముకునే మార్కెట్ యార్డులు, ప్రభుత్వ గోడౌన్లు మూతపడి కార్పొరేట్ గోడౌన్లు ప్రత్యక్షమవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవస్తున్న 2020 విద్యుత్ సవరణ చట్టం రైతులకు, పేదలకు పూర్తిగా వ్యతిరేకమన్నారు. పేదలకు, రైతులకు వరాలు మోపి విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. రైతు నల్ల చట్టాలను, విద్యుత్ చట్టాన్ని రద్దు చేయకపోతే పేదలను, కార్మికులను రైతులను సమీకరించి కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బి.సత్యం, కె.బీరప్ప, జి.అశోక్, పి.అంజయ్య, పి.శంకర్, సిపిఐ నాయకులు కె.స్వామి, హరినాథ్, వెంకట్రెడ్డి, రాము, సదానంద్, చంద్రకాంత్, భూపాల్, జయరాజు, అశోక్రెడ్డి, ఆంజనేయులు, భాష, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం సిఅండ్ఎండి ని కలిసిన ఎంఎల్యే దుర్గం చిన్నయ్య, బి. వెంకట్రావు

బెల్లంపల్లి మార్చి 26 ప్రజాపాలన : సమస్యలు పరిస్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న బెల్లంపల్లి ఎం ల్ ఏ దుర్గం చిన్నయ్య తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘము నా యకుడు బి. వెంకట్రావు లు కలిసి గురువారం సింగరేణి భవన్లో సింగరేణి సి అండ్ ఎం డి ని కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు పార్టీ వర్గాలు తెలిపారు. కాశీపేట 1,2, గనులతో పాటు కె కె ఓపెన్ కాస్ట్ గని,శాంతిఖని గనులను బెల్లంపల్లి డివిజన్ లో కలపాలని, బెల్లంపల్లి లో గతంలో లాగ జీ ఎం కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని 10 లక్షల రూపాయల తో పోచమ్మ చెరువు వద్ద బోర్లు వేసి మంచినీటి కొరత లేకుండా చూడాలని, అలాగె శాంతిఖని గని లో జే ఎం ఎస్ కంపెనీలో టెక్నికల్ పోస్టుల్లో 50శాతం స్థానికంగా ఉన్న వారికే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించి నట్లుగా వారు తెలిపారు.

అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ రావుల శేషగిరిరావు

కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : అభివృద్ధి పనులలో నాణ్యత పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరిరావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్నగర్లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో జాప్యం వహించకుండ పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. బస్తీలలోఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి

కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : చింతల్ డివిజన్ పరిధిలోని ఎన్ఎల్బి నగర్ నుంచి రోడామేస్త్రీనగర్ ఖాజాపాన్ షాపు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలని శుక్రవారం స్థానిక కార్పొరేటర్ రశీదాబేగం గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ రవీందర్ కుమార్ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చింతల్, గాజులరామారం ప్రధాన రహదారిపై తరచూ డ్రైనేజీ జామ్ కావడంతో మురుగునీరు రోడ్లపై పారుతుందన్నారు. వెంటనే నూతన లైన్లకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. అలాగే శివనగర్ నాలా నుంచి చింతల్ బస్టాప్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నాయకులు ప్రకాష్, మహిళ నాయకురాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు..

సాగునీటి ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెరగాలి:మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని చోట్ల ఏజెన్సీలు పనులు నిలిపి వేశారని ప్రజాప్రనిదులు చెప్పడంతో అవసరమైతే పనులు చేయలేని పరిస్థితిలో ఉన్న పాత కాంట్రాక్టు సంస్థలను తొలగించి, వాటికి రివర్స్ టెండరింగ్ నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధుల సూచనలు పరిగణలోకి తీసుకోవాలని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్ళాలని సూచించారు. చివరి ఆయకట్టుకుకు నీరందించాలన్న లక్ష్యంతో పని చేసి ప్రాజెక్ట్ లను పూర్తిగా సద్వినియోగంలోకి తేవాలన్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్ట్ లపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని, పెడింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లపై కూలంకశంగా చర్చించి సమగ్ర వివరాలను అందించాలని సీయం కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించుకున్నామన్నారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను సీయం కు నివేదిస్తామని తెలిపారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యేలు జోగు రామన్న, దివాకర్ రావు, విఠల్ రెడ్డి, రేఖా శ్యాంనాయక్, రాథోడ్ బాపురావు, దుర్గం చిన్నయ్య, ఆత్రం సక్కు, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్, ఈఎన్సీ మురళీధర్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్లు కోవా లక్ష్మి, విజయలక్ష్మి రెడ్డి, ఓదెలు భాగ్యలక్ష్మి, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, డీసీసీబీ చైర్మన్ నాందేవ్, నీటి పారుదల శాఖ సీఈలు శ్రీనివాస్ రెడ్డి, రమేష్, ఎస్ఈ లు, ఈఈ లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న కోసం నిలబడ్డా.. తెలంగాణ కోసం పోరాడతా:షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు ఆదిలాబాద్?కి తలమానికమన్నారు. బాసరలో ట్రిపుల్ ఐటీ, నిజామాబాద్?లో యూనివర్సిటీని వైఎస్సార్ ఏర్పాటు చేశారని షర్మిల తెలిపారు.నిజాం షుగర్ ప్రాజెక్ట్?ను నడిపించే విధంగా అప్పుడు కేంద్రాన్ని సైతం వైఎస్సార్ ఒప్పించారని, దేశంలో పసుపు ఉత్పత్తిలో నిజామాబాద్ నెంబర్ వన్ అని పేర్కొన్నారు. పసుపు బోర్డ్ తెస్తానని చెప్పిన బీజేపీ ఎంపీ అరవింద్ బాండ్ పేపర్ ఇచ్చారని,. కానీ ఇప్పటి వరకు పసుపు బోర్డుపై క్లారిటీ ఇవ్వలేదని, బాండ్ ఇచ్చి రైతులను అరవింద్ మోసం చేశారని విమర్శించారు.

హరీష్ వర్సెస్ బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక చట్టం తేవాలని కేంద్ర మంత్రులు జావడేకర్, షెకావత్‌లకు లేఖలు రాస్తారా? రాజకీయ ప్రయోజనాల కోసం, స్వార్థ రాజకీయాల కోసం, పదవుల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పణంగా పెడతారా?" అంటూ బండిపై హరీశ్ మండిపడ్డారు. సంజయ్ రాసిన లేఖల సారాంశాన్ని చదివి వినిపించారు. బడ్జెట్ పద్దులపై చర్చలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వారికి ఉన్న దేశభక్తి సరే.. స్వరాష్ట్రంపై భక్తి ఎక్కడకు పోయింది? ఎన్నుకున్న రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు పట్టవా? రాజకీయ ప్రయోజనాలపైనే వారి ధ్యాస ఉంటుందా? రైతుల నోట్లో మట్టి కొట్టడానికి రాజకీయం చేస్తారా?" హరీష్ అని విమర్శించారు.సంజయ్–హరీష్ మాటల యుద్ధం తారాస్థాయికి చేరడంతో..తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. సాగర్ ఉపఎన్నిక వేళ వీరి మాటల తూటాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు రేపుతున్నాయి. ముమ్ముందు ఇంకెలాంటి కౌంటర్లు ఎదురౌతాయోనని రాజకీయ పరిశీలకులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఎలా..?

వరంగల్, మార్చి 26, ప్రజాపాలన ప్రతినిధి : ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయా? లేదా?అన్నది చర్చనీయాంశంగా మారింది. కరోనా ఉధృతి నేపథ్యంలో బుధవారం నుంచి పాఠశాలలతోపాటు కాలేజీలకూ ప్రభుత్వం సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. వచ్చేనెల 7 నుంచి 20వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు ప్రకటించింది. వచ్చేనెల ఒకటిన నైతికత, మానవ విలువలు, 3న పర్యావరణ విద్య పరీక్షలుంటాయంటూ ఇప్పటికే షెడ్యూల్‌ను విడుదల చేసింది. విద్యాసంస్థలు మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థులు, అధికారులు, అధ్యాపకులు ఆందోళనలో ఉన్నారు. ప్రాక్టికల్స్, ఈ పరీక్షలపై స్పష్టత లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఇంకోవైపు కరోనా విజృంభించడంతో గత విద్యాసంవత్సరంలో మూతపడిన విద్యాసంస్థల్లో 2020, సెప్టెంబర్ ఒకటి నుంచి ఆన్‌లైన్ తరగతులు ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్ పాఠాలు ఎంత మంది విన్నారో, అది ఎంత మందికి అర్థమైందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటి నుంచి 9,10, ఇంటర్ ఆపై తరగతుల విద్యార్థులకు ప్రత్యక్ష బోధన ప్రారంభమైంది. కరోనా నేపథ్యంలో ఇంటర్ సిలబస్‌లో 30 శాతం కుదించారు. 70 శాతం సిలబస్‌ను మాత్రమే విద్యార్థులకు బోధిస్తున్నారు. సిలబస్‌ను పూర్తి చేసేందుకు బోధనపైనే అధ్యాపకులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థులకు ప్రాక్టికల్స్ జరగడం లేదు. దీంతో ఈ ఏడాది ప్రాక్టికల్లు జరుగుతాయా? లేదా?అన్నది ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థులకు నైతికత, పర్యావరణ విద్య తరహాలో వైవా లేదంటే ప్రాక్టికల్స్‌కు సంబంధించిన సబ్జెక్టులతో ఏదైనా పరీక్ష నిర్వహిస్తే బాగుంటుందని అధ్యాపకులు సూచిస్తున్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్, గురుకులాల్లో కలిపి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1.70 లక్షల మంది, బైపీసీలో లక్ష మంది, ఒకేషనల్ కోర్సుల్లో 49 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వారికి ప్రాక్టికల్స్ నిర్వహించాలి. ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు థియరీ పరీక్షల్లో వచ్చే మార్కులతోపాటు ఈ మార్కులు కలుస్తాయి. ఎంపీసీ విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీకి 30 మార్కుల చొప్పున 60 మార్కులుంటాయి. బైపీసీ విద్యార్థులకు బాటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీకి సబ్జెక్టుకు 30 మార్కుల చొప్పున 120 మార్కులు కలుస్తాయి. ఇంకోవైపు ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఉన్నది. దీంతో ఇంటర్ మార్కులకు, ఇంటర్ ప్రాక్టికల్లకు ప్రాధాన్యత ఉంటుంది. ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలంటే ఖర్చుతో కూడుకున్నది. రికార్డులు రాయడం, ప్రయోగాలు చేయడం, పిప్పెట్, బ్యూరెట్, మైక్రోస్కోప్, కప్పలతోపాటు ఇతర వస్తువులు, రసాయనాలు అవసరమవుతాయి. కరోనా కాలంలో ఇవన్నీ సాధ్యమయ్యేది కాదని కొందరు అధ్యాపకులు వాపోతున్నారు. మరోవైపు ఇప్పటి వరకు ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన పాఠాలు విద్యార్థులకు బోధించలేదని తెలుస్తున్నది. కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో మాత్రమే విద్యార్థులకు చెప్పినట్టు సమాచారం. ప్రయివేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ప్రాక్టికల్స్ అంటే ఏమిటీ? అన్న విద్యార్థుల నుంచి వచ్చినా ఆశ్చర్యపడాల్సింది ఏమీ లేదు. సాధారణంగానే ప్రాక్టికల్స్ నిర్వహించకుండా పూర్తి మార్కులు వేయించడం కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఏటా అనుసరిస్తున్న విధానం. ఒక్కో విద్యార్థి నుంచి ప్రాక్టికల్స్ కోసం రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు వసూలు చేస్తాయి. ప్రాక్టికల్స్‌ను నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. డిపార్ట్‌మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, ఎగ్జామినర్లను నియమిస్తుంది. వారికి కార్పొరేట్ కాలేజీ యాజమాన్యాలు మామూళ్లు ఇవ్వడం షరామాములుగా జరుగుతుంది. జూనియర్ కాలేజీలు మూసివేయడం, ప్రాక్టికల్స్‌ను విద్యార్థులతో చేయించకపోవడంతో ఇప్పుడు అవి జరుగుతాయా? లేదా?అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఇంటర్ బోర్డు అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాలి.

తగ్గిన టీబీ టెస్టులు..!

హైదరాబాద్, మార్చి 26, ప్రజాపాలన ప్రతినిధి:దేశంలో టీబీ కేసుల సంఖ్య తగ్గినట్లు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్(డబ్ల్యూహెచ్?వో) తాజా రిపోర్టులో వెల్లడించింది. కరోనా, లాక్?డౌన్?లతో ఎప్పటికప్పుడు టెస్టులు జరగకపోవడంతో 2020 లో కేసుల సంఖ్య 25 శాతం తగ్గిందని తెలిపింది. కిందటేడాది లాక్?డౌన్, కరోనా వైరస్ కారణంగా 14 లక్షల మంది టీబీ పేషెంట్లకు ట్రీట్?మెంట్ అందక చనిపోయారని పేర్కొంది. సిగరెట్, బీడీ, తంబాకు, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు వాడటం వల్లే అనేక మంది క్షయ(టీబీ) బారిన పడుతున్నారని రిపోర్టు తెలిపింది. పొగాకు నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశాలకు సూచించింది. దేశవ్యాప్తంగా 2019లో 24.04 లక్షల కేసులు నమోదయ్యాయి. మన రాష్ట్రంలో 2017లో 44,644 టీబీ కేసులున్నట్లు గుర్తించగా.. 2018లో 52,269 మందికి వ్యాధి సోకినట్లు నిర్ధారణ అయింది. 2019లో 70,202 టీబీ కేసులతో దేశంలోనే మన రాష్ట్రం నాలుగో స్థానంలో నిలిచింది. 2020లో కొంత మేర కేసుల సంఖ్య తగ్గి 62,342 గా రికార్డయింది. రాష్ట్రంలో కిందటేడాది హైదరాబాద్? జిల్లాలో అత్యంత ఎక్కువగా 10,564 కేసులు నమోదు కాగా.. తక్కువగా 575 టీబీ కేసులు ములుగు జిల్లాలో నమోదయినట్లు డబ్ల్యూహెచ్?వో రిపోర్టు వెల్లడించింది. మరోవైపు 2025 నాటికి దేశంలో టీబీ మరణాలు జీరోకు తేవాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర సర్కార్?ఎప్పటికప్పుడు టీబీ కేసుల నమోదు వివరాలు కేంద్రానికి వెల్లడించకపోవడం వల్లే బాధితులకు కేంద్రం ఇచ్చే నెలకు రూ. 500 సాయం అందట్లేదని పలువురు మండిపడుతున్నారు. కరోనా, లాక్?డౌన్ కారణంగా కిందటేడాదిలో టెస్టుల సంఖ్య తగ్గిందని, సిబ్బంది నుంచి డేటా సరిగా రాకపోవడంతో టీబీ పేషెంట్ల వివరాలు నమోదు కాలేదని ఆఫీసర్లు అంటున్నారు. గతేడాది రాష్ట్రంలో నమోదైన టీబీ రోగుల్లో 46 వేల మంది వివరాలను మాత్రమే సేకరించామని చెప్పారు. అందులో 29,560 మందికే కేంద్రం ఇచ్చే సాయం అందినట్లు వెల్లడించారు. 2019లో తెలంగాణలో టీబీతో 2 వేల మంది, 2018లో 1,800 మంది, 2020లో 2 వేలు దాటాయని తెలిపారు.

ఏప్రిల్ ఫస్ట్ నుంచి కార్లు, బైకుల మోత

ముంబై, మార్చి 26, :ఏప్రిల్ 1 నుంచి కార్లు, టూ?వీలర్ల ధరలు పెరగనున్నాయి. గ్లోబల్‌గా స్టీల్, ప్లాస్టిక్, అల్యూమినియం వంటి ముడిసరుకుల ధరలు పెరుగుతుండడంతో, ఈ భారాన్ని కస్టమర్లకు బదిలీ చేయాలని వెహికల్ తయారీ కంపెనీలు చూస్తున్నాయి. ఇప్పటికే మారుతి సుజుకీ, హీరో మోటోకార్ప్ వంటి పెద్ద సంస్థలు ధరలను పెంచుతామని ప్రకటించాయి. మిగిలిన కంపెనీలు కూడా వీటి దారిలోనే నడిచే అవకాశం ఉంది. ఈ ఏడాది జనవరిలో కూడా కంపెనీలు తమ వెహికల్స్ ధరలను పెంచాయి. మరోవైపు డీజిల్ ధరలు రికార్డ్ స్థాయిలకు చేరుకోవడంతో కంపెనీల ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. ఈ భారాన్ని కూడా కస్టమర్లకు మరల్చాలని చూస్తున్నాయి. .ధరల పెంపు మోడల్స్, వేరియంట్స్‌ను బట్టి వేరు వేరుగా ఉంటుందని మారుతి సుజుకీ ప్రకటించింది. 'ఇన్‌పుట్ కాస్ట్(రామెటీరియల్స్, ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చులు వంటివి) పెరుగుతుండడంతో గత ఏడాది కాలం నుంచి కంపెనీ వెహికల్ ధరలు పెరుగుతున్నాయి. వచ్చే నెల 1 నుంచి ఈ అదనపు ఖర్చులను కస్టమర్లకు బదిలీ చేయనున్నాం' అని మారుతి ఓ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో కంపెనీ తన వెహికల్ ధరలను పెంచింది. ఆ టైమ్‌లో రూ. 34 వేల వరకు ధరలను పెంచింది. నిస్సాన్, డాట్సన్ కార్ల ధరలు ఏప్రిల్ 1 నుంచి పెరగనున్నాయి. 'ఆటో కాంపోనెంట్ల ధరలు పెరుగుతున్నాయి. ఈ భారాన్ని గత కొన్ని నెలల నుంచి కంపెనీనే భరిస్తూ వచ్చింది. ప్రస్తుతం వెహికల్ ధరలను పెంచాలని చూస్తున్నాం. వేరియంట్‌ను బట్టి ధరల పెంపులో మార్పులుంటాయి' అని నిస్సాన్ ఇండియా ఎండీ రాకేష్ శ్రీవాత్సవ అన్నారు. రెనాల్ట్ కూడా తన కార్ల ధరలను పెంచనుంది. ఇన్‌పుట్ కాస్ట్ పెరుగుతుండడంతో ధరలను పెంచక తప్పడం లేదని ప్రకటించింది. ఈ ఏడాది జనవరిలో కూడా కంపెనీ తన కార్ల ధరలను పెంచింది. ఆ టైమ్‌లో సుమారు రూ. 28 వేల వరకు వెహికల్ ధరలను పెంచింది.

'స్టీల్, అల్యూమినియం, ప్లాస్టిక్ వంటి రామెటీరియల్స్ ధరలు పెరుగుతుండడంతో వెహికల్ ధరలను పెంచుతున్నాం' అని రెనాల్ట్ ఇండియా ప్రకటించింది. మిగిలిన కార్ల కంపెనీలు కూడా ధరలను పెంచాలని చూస్తున్నాయి. మరోవైపు డీజిల్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో కంపెనీల ట్రాన్స్‌పోర్టేషన్ కాస్ట్ కూడా పెరుగుతుండడంతో రిటైల్ లెవెల్లో వెహికల్స్ ఖరీదవుతున్నాయి. ట్రాక్టర్లను తయారు చేసే ఎస్కార్ట్స్ కూడా ఏప్రిల్ 1 నుంచి ధరలను పెంచుతామని ప్రకటించింది. 'రామెటీరియల్స్ ధరలు పెరుగుతుండడంతో ఎస్కార్ట్స్ అగ్రి మెషినరీ(ఈఏఎం) డివిజన్ వచ్చే నెల1 నుంచి ధరలను పెంచనుంది' అని ఓ స్టేట్‌మెంట్‌లో ఎస్కార్ట్స్ పేర్కొంది. కంపెనీలు ఈ ఏడాది వెహికల్ ధరలను పెంచడం ఇది రెండోసారి. జనవరిలో కూడా వెహికల్ ధరలను పెంచాయి గ్లోబల్‌గా మెటల్స్ కొరత నెలకొనడంతో రామెటీరియల్స్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో కంపెనీలు తమ వెహికల్ ధరలను పెంచాలనుకుంటున్నాయి.డీజిల్ ధరలు కూడా రికార్డ్ స్థాయిలకు చేరుకుంటుండడంతో కంపెనీల ట్రాన్స్‌పోర్టేషన్, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ భారాన్ని కస్టమర్లకు బదిలీ చేయాలని చూస్తున్నాయి.కరోనా వలన డిమాండ్ పడిపోయినప్పటికీ కిందటేడాది వెహికల్ ధరలను కంపెనీలు పెంచాయి. బీఎస్4 నుంచి బీఎస్6 నిబంధనలకు మారడంతో ఈ ధరల పెంపును చేపట్టాయి.ముడిసరుకుల ధరలు పెరుగుతుండడంతో తమ బైక్‌లు, స్కూటర్ల ధరలను పెంచక తప్పడం లేదని టూ వీలర్ తయారీ కంపెనీ హీరో మోటోకార్ప్ పేర్కొంది. వచ్చే నెల 1 నుంచి ఈ ధరల పెంపు ఉంటుందని తెలిపింది. కస్టమర్లపై భారాన్ని తగ్గించేందుకు ఖర్చులు తగ్గించుకునే పనిలో ఉన్నామని పేర్కొంది. 'మోటర్‌సైకిల్స్, స్కూటర్ల ఎక్స్‌షోరూమ్ ధరలలో పెరుగుదల ఉంటుంది. వచ్చే నెల 1 నుంచి ఈ పెంపు అమల్లోకి వస్తుంది' అని హీరో ఓ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. ధరలు ఎంత వరకు పెరుగుతాయో కంపెనీ ప్రకటించలేదు.

టూ వీలర్ ధరలు సుమారు రూ. 2,500 వరకు పెరగొచ్చని అంచనా. ఈ పెంపు కూడా మోడల్స్‌ను బట్టి మారుతుంది. తాజాగా ఇంటర్‌సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650 వంటి మోడల్స్‌ను తీసుకొచ్చిన రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా తమ వెహికల్ ధరలను పెంచనుంది.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)

(An Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004

https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !

జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా. బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు. ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాలలో ఏ ఒక్కటి నచ్చినా www.ambedkarrajaneethi.com వెబ్‌సైట్ ద్వారా మీ కుటుంబ సభ్యులందరు మెంబర్స్‌గా చేరండి. సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

కనీసం ఏడు (7) కులాల నుండి 21 మంది ప్రతినిధులతో ప్రతి కమిటీ నిర్మాణం జరుగును.

తెలంగాణ రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయి కమిటీలలో చేరాలని ఆసక్తి ఉన్నవారు

సంప్రదించగలరు.

తెలంగాణ రాష్ట్ర కమిటీ

రాష్ట్ర కన్వీనర్ : డాక్టర్ ఆరికొండ వెంకట రాజయ్య సెల్ 9949012535, 9494512535

అడిషనల్ కన్వీనర్ : అరెపల్లి రాజేందర్ సెల్ : 9440918371

కోశాధికారి : డి. గోవర్ధన్ సెల్ : 9963300551

కో-కన్వీనర్స్

రుంజ ప్రేమ్ కుమార్ సెల్ : 9494447580

పెండ్యాల అనంతయ్య సెల్ : 9849361492

కె. అశోక్ కుమార్ సెల్ : 7207897749

ఉప్పు సత్యనారాయణ సెల్ : 8688300704

మల్లెల రామనాథం సెల్ : 9346939481

డాక్టర్ గుండు కిష్టయ్య ముదిరాజ్ సెల్ : 9948335870

Central Working Committee Members :

టి.జి. రాజా బహుజన IIS-vrs

ప్రొ॥ ఆర్. శ్యాం సుందర్

దూలపల్లి వాణి

నిశాంత్ బహుజన

అరెపల్లి మోహన్

డా॥ ఎస్. వెంకటేశ్వర్లు

నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs

అంబేడ్కర్ టి.వి. డైరెక్టర్స్

అరెపల్లి రాజేందర్

జి. చెన్నబాబు

సయ్యద్ జాబేర్ అహ్మద్

ఎస్. కోటేశ్వరరావు

నాగుల శ్రీనివాస్ యాదవ్

బురాన్ ప్రభాకర్

భీమారావు

జై భీమ్ జై ఫూలే జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 27, మార్చి 2021

నేరాల సాలెగూడులో పాలక శ్రేణులు

'మినిస్టర్ లోగ్ మేరే పీచే ఔర్ పోలీస్ లోగ్ మేరే జెబ్ మే రెహ్తే హై' (మంత్రులు నా వెనకాల వస్తారు, పోలీసులు నా జేబులో ఉన్నారు). వాస్తవ జీవిత గమనం కంటే హిందీ చలన చిత్ర సీమ (అప్పుడప్పుడు) ముందుండడం కద్దు. బాలీవుడ్ విశిష్ట లక్షణాలలో ఇదొకటి. ఈ కాలమ్ ఆరంభంలో ఉటంకించిన సంభాషణా శకలం 2011లో సూపర్ హిట్ అయిన 'సింగం' సినిమా లోనిది. నిజాయితీపరుడైన ఇన్ స్పెక్టర్ బాజీరావు సింగం నుద్దేశించి దుష్టుడైన డాన్ అన్న మాటలవి. సింగం ఆ అభిజాత్యపు మాటలకు ఆగ్రహంతో ఊగిపోతూ సింగం ఇలా ప్రత్యుత్తరమిస్తాడు: 'ఆతా మజ్ఝి సతాక్లి! (ఇప్పుడు, నేను మనో స్థిమితాన్ని కోల్పోయాను). మహారాష్ట్రలో గత కొద్ది రోజులుగా చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు విస్మయం గొల్పుతున్నాయని చెప్పడం వాటిపై సరైన వ్యాఖ్య కాబోదు. వివేచనాశీలురైన పౌరులను అవి అమితంగా కలవరపెడుతున్నాయి. నిరుత్సాహానికిలోను చేస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఇనస్పెక్టర్ సింగం నైరాశ్య మాటలు ప్రతిధ్వనించకుండా ఉంటాయి? రాజకీయ నాయకులు, పోలీస్ బాస్‌లు ఒక అసాధారణ అబద్ధాల, మోసాల, సంభావ్య నేరాల సాలెగూడులో చిక్కుకున్నప్పుడు శాసన నిర్మాతలు, చట్టాలను అమలుపరిచేవారు తమ విధ్యుక్త ధర్మమైన పౌర సేవను త్యజించి వ్యక్తిగత ప్రయోజనాలకు డబ్బు దండుకోవడంలో భాగస్వాములు కాలేదు గదా అనే ఆశ్చర్యాన్ని తప్పక కలిగిస్తుంది. కాకపోతే మహారాష్ట్ర హోం మంత్రి అనీల్‌దేశ్ ముఖ్, ముంబై మాజీ పోలీస్ కమిషనర్ పరంబీర్ సింగ్ మధ్య మున్నెన్నడూ లేనివిధంగా కొనసాగుతోన్న మాటల యుద్ధాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? తనను ముంబై పోలీస్ కమిషపర్ పోస్ట్ నుంచి బదిలీ చేసిన వెంటనే పరంబీర్ సింగ్ మంత్రిపై ఆరోపణాస్త్రాలను సంధించడం గమనార్హం. తనకు నెలా నెలా రూ.100 కోట్ల మేరకు వ్యాపారస్తుల నుంచి వసూలు చేసి ఇవ్వాలని మంత్రి ఆదేశించారని పోలీస్ కమిషనర్ ఆరోపించారు. మన్సుఖ్ హిరణ్ అనే వ్యక్తి శవమై కన్పించిన కేసులో తనకు ఎటువంటి సమస్యలు రాకుండా ఉండేందుకే పోలీస్ కమిషనర్ తపపై ఈ ఆరోపణలు చేశారని హోంమంత్రి అనీల్ దేశ్ ముఖ్ ప్రత్యారోపణ చేశారు. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలు ఒక ఇబ్బంది కరమైన సత్యాన్ని వెల్లడించాయి. చేసిన పాపాలు ఎప్పటికైనా బయటపడతాయనేదే ఆ సత్యం. అవును, రాజకీయ నేతలు, పోలీసధికారులు గతంలో చేసిన పాపాలే ఇప్పుడు వారికి సమస్యలుగా పరిణమించాయి. మహారాష్ట్రలో, ఆ మాటకొస్తే యావద్భారతంలో రాజకీయ నాయకులు–పోలీసుల మధ్య న్యాయవిరుద్ధ సంబంధాలు తేటతెల్లంగా బహిర్గతమయ్యాయి. కొద్ది సంవత్సరాల క్రితం మహారాష్ట్ర సీనియర్ పోలీసధికారి సంజయ్ పాండే కూడా అమీర్ ఖాన్ టీవీ షో 'సత్యమేవ జయతే'లో ఇదే విషయాన్ని అంగీకరించారు.. 'సంఘటిత, సంస్థాగత పరిష్కారాల' పద్ధతి ద్వారా ముంబైలోని బార్లు, రెస్టారెంట్ల యజమానులు నెలా నెలా స్థానిక పోలీసధికారులకు నెలానెలా 'హఫ్తా' (నిర్ణయించిన మొత్తం)ను చెల్లించవలసివుంటుందని పాండే చెప్పారు. హోంమంత్రి అనీల్ దేశ్ ముఖ్‌పై ముంబై మాజీ పోలీస్ కమిషనర్ పరంబీర్ సింగ్ చేసిన ఆరోపణ కూడా సరిగ్గా ఇదే. పోలీసధికారులు నెలా నెలా రూ.100 కోట్లు వసూలు చేసి ఇవ్వాలని అనీల్ తమకు నిర్దేశించారని ఆయన తెలిపారు. పరంబీర్ సింగ్ 2020 ఫిబ్రవరిలో ముంబై పోలీస్ కమిషనర్ అయ్యారు. కేవలం 13 నెలలకే హోం గార్డ్స్ విభాగానికి బదిలీ చేశారు. దీంతో ఆయన ఒక ప్రజావేగు (విజిల్ –బ్లోయర్)గా పరిణమించారు. గత ఏడాది పలు కేసుల దర్యాప్తులో పరంబీర్ సింగ్ కు పూర్తి మద్దతునిచ్చిన అనీల్ దేశ్ ముఖ్ ఇప్పుడు ఆయన నిజాయితీని ప్రశ్నిస్తున్నారు. ఐదు పర్యాయాలు శాసనసభకు ఎన్నికైన అనీల్ దేశ్ ముఖ్ మాటలను గానీ, మహారాష్ట్రలో సీనియర్ మోస్ట్ పోలీసధికారులలో ఒకరైన పరంబీర్ సింగ్ మాటలను గానీ మనం విశ్వసించనవసరం లేదు. తమ చర్యల పర్యవసానాలు ఎలా ఉంటాయన్నది వారికి తెలియని విషయమేమీకాదు. మరెందుకీ ధర్మాగ్రహాలు? పోలీస్ కమిషనర్ ను బదిలీ చేయకుండా ఉన్నట్టయితే రాజకీయ నాయకుల ఆదేశాల గురించి ఒక్క మాట కూడా మాట్లాడి వుండేవారు కాదని నిశ్చితంగా చెప్పవచ్చు. థానే కాలువలో మన్సుఖ్ హిరణ్ శవాన్ని కనుగొని వుండకపోయి వున్నట్టయితే ముఖేశ్ అంబానీ ఇంటి వద్ద పేలుడు పదార్థాల వాహనం కేసు రచ్చకెక్కేదే కాదు. ఇన్ స్పెక్టర్ సచిన్ వాఝే ఇప్పటికీ ఎవరు ఎలా వ్యవహరించాలో, ఏమి చేయాలో ఆదేశాలు జారీ చేస్తుండేవాడు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ నాయకుడు దేవేంద్ర ఫడణవీస్ కు రహస్య డాక్యుమెంట్లు అందుబాటులో లేని పక్షంలో శివసేన నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం మరింత మొండిగా వ్యవహరించివుండేది. ఈ ఉదంతపు దుర్గంధం తమకు అంటకుండా ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్ దూరంగా ఉండగలరా? ఇన్ స్పెక్టర్ వాఝే 'ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్'గా సుప్రసిద్ధుడు. ఒక బూటకపు ఎన్ కౌంటర్ కేసులో బర్తరఫ్ అయిన తరువాత శివసేనలో చేరాడు. శివసేన నేతృత్వంలోని మహారాష్ట్ర వికాస్ అఘాడి ప్రభుత్వం గత ఏడాది అతడిని మళ్ళీ పోలీసు ఉద్యోగంలో ఎందుకు నియమించింది? శివసేనకు అత్యంత విధేయుడు అవ్వడం వల్లే కాదూ? సరే, శరద్ పవార్ విషయమేమిటి? కాకలు తీరిన రాజకీయ యోధుడు ఆయన. మహారాష్ట్ర రాజకీయాలలో అర్ధ శతాబ్దికి పైగా ఆయనకు అనుభవమున్నది. మరి అటువంటి వ్యక్తికి తమ పార్టీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)కే చెందిన హోంమంత్రి ఏమి చేస్తున్నాడనే విషయం తెలియకుండా ఉంటుందా? తెలియదని పవార్ అంటున్నారు. అయితే విశ్వసించే వారు ఎంత మంది ఉంటారు? ప్రతిపక్ష నాయకుడు దేవేంద్ర ఫడణవీస్ మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసిన మాట వాస్తవం. అయితే శివసేన భాగస్వామ్యంతో ముఖ్యమంత్రిగా ఐదేళ్ళ పాటు ఆయనా ఇదే 'పాలనా వ్యవస్థ'కు నేతృత్వం వహించారన్న వాస్తవాన్ని మనం విస్మరించగలమా? 2019లో మహారాష్ట్ర వికాస్ అఘాడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే రాజకీయవేత్తల – పోలీసుల సంబంధాలు బహిర్గతమయ్యాయని విశ్వసించేవారు ఎవరైనా ఉంటారా? 2006 ప్రకాశ్ సింగ్ కేసులో దేశ సర్వోన్నత న్యాయస్థానం సిఫారసు చేసిన పోలీసు సంస్కరణలను అమలుపరిచేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందా? బదిలీల విషయంలోనైనా లేదా దర్యాప్తు వ్యవహారాలలోనైనా రాజకీయ ఒత్తిళ్లకులోను కాకుండా పోలీసు వ్యవస్థ స్వేచ్ఛగా పని చేసే పరిస్థితులను కల్పించడం తక్షణ అవసరమన్నది సుప్రీం కోర్టు సిఫారసు చేసిన సంస్కరణల సారాంశం. అయితే ఆ సంస్కరణల అమలును మన్మోహాన్ సింగ్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వాలూ పట్టించుకోలేదుబీ ప్రస్తుత నరేంద్ర మోదీ ప్రభుత్వమూ శ్రద్ధ చూపడం లేదు. అసలు మన ప్రభుత్వాల ప్రాధాన్యతల్లో బహుశా, పోలీసు సంస్కరణలు లేవని చెప్పక తప్పదు. అయినా ఏ ప్రభుత్వమైనా తనకు అన్ని విధాల అండగా ఉండే అధికారిక వ్యవస్థకు చెందిన వారిపై కఠినచర్యలు ఎందుకు చేపడుతుంది? బెదిరించి దండుకునే వ్యవహారాలు, లాభదాయక 'బదిలీ–పోస్టింగ్' పరిశ్రమ, అంతకంతకూ అవినీతి మయమైపోతున్న రాజకీయవేత్త–పోలీసు సంబంధాలు ప్రభుత్వ వ్యవస్థలను అన్ని విధాల దిగజార్చి వేశాయి. ఎంతగా అంటే మంచి చెడుల మధ్య తేడాను గుర్తించలేనంతగా. వీథుల్లో చిరు వ్యాపారాలు చేసుకునే జనం నుంచి నిర్భయంగా లంచాలు తీసుకునే కానిస్టేబుల్‌తో ప్రారంభమయ్యే ఈ అవినీతి స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఆ పైన దిగ్భ్రాంతికరంగా ఐపిఎస్ అధికారులు, వారి రాజకీయ యజమానుల వరకు విస్తరించి ఉన్నది. సీనియర్ ఐపిఎస్ అధికారుల సైతం లాభదాయక పోస్టింగ్‌ల కోసం 'లాబీయింగ్' చేసుకోవడమనేది సామాన్య ప్రజలకూ తెలిసిన విషయమే. దీన్ని బట్టి పోలీసు వ్యవస్థలో స్వార్థ ప్రయోజనాలు ఎలా రాజ్యమేలుతున్నాయో విశదమవుతుంది. మహారాష్ట్రలో అవినీతి నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టాలి. స్వార్థ ప్రయోజనాలకు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసధికారులపై కఠిన చర్యలు చేపట్టాలి. ముంబై మాజీ పోలీస్ కమిషనర్, మహారాష్ట్ర హోంమంత్రి ఆరోపణ, ప్రత్యారోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపించాలి. దోషులను గుర్తించి శిక్షించాలి. విశ్వసనీయమైన పోలీసధికారులను, అలాగే నిజాయితీపరులైన రాజకీయ వేత్తలను రక్షించేందుకు అయోగ్యులు, అవినీతిపరులైన పోలీసధికారుల–రాజకీయవేత్తల మధ్య సంబంధాల గొలుసును తెగతెంచాలి. లేనిపక్షంలో కోపోద్రిక్తుడైన ప్రతి పౌరుడికీ 'ఆతా మజ్ఝి సతాక్లి'అని అరిచేందుకు హక్కు ఉంటుంది.

అన్నదాత ఉద్యమం

నాగలి పట్టి, భూమిని చీల్చి
నాట్లు వేసిన చేతులు
పంట సిరులు తీసే
పైరు పచ్చని విప్లవ సూర్యులు
అన్నం పెట్టే రైతన్నల
గుండెలు మండి
సేద్యం చంపే పాలకులపై
రణం సాగుతున్నది
భూమిని పంటని కాపాడుకునేందుకు
కార్పొరేట్ గుంట నక్కల
సేవలో తరించే పాలకుల
వ్యవసాయ చట్టాలకు
వ్యతిరేకంగా పోరు సాగుతున్నది
పాలకులు తవ్విన
గుంటలు దాటుకుంటూ
వాటర్ ఫైర్ ను ఎదుర్కొంటూ
నిర్బంధాన్ని ఎదిరిస్తూ
లాఠీలు ఝుళిపించిన
తుపాకీ గుళ్ల వర్షం కురిసిన
మర ఫిరంగులు పేలిన
నెత్తురు చిందించిన నీ పాదాలు
వెను తిరగవు...వెన్ను చూపవు
మట్టిని ప్రేమించే మట్టి మనుషులకు
సింహాసనం ఎక్కిన మహారాజులకు
అన్నం పెట్టే అన్నదాతవు
బడా కార్పొరేట్ అప్పులు రద్దు చేసే
మన హక్కులను హరించే
పాలకులకు వ్యతిరేకంగా
సాగుతున్న ధర్మ యుద్ధం ఇది
నేల తల్లిని నమ్ముకున్న
అన్నదాత ఊపిరి తీసే
వ్యవసాయ బిల్లును ఉరి తీసేందుకు
రైతాంగ ఉద్యమం సాగుతున్నది
ప్రాణం పోయినా సమరం ఆగదు
స్వరం మారదు నినాదం ఆగదు
బిగించిన పిడికిలిని ఎత్తిన జెండా దించం
సాధించి తీరుతాం.

..సా

ఆధిపత్య కులాలు పార్టీలుగా విడిపోయినట్లు కనిపిస్తాయిగానీ, కుల స్వభావంగా కలిసే ఉన్నాయి-ఎఐడిఆర్ఎఫ్

బహుజనులను నిరంతరం గందరగోళంలోకి నెట్టివేయడానికి బ్రాహ్మణీయ కులాలు, కుల స్వభావంగా కలిసే ఉంటూ, ఒకరి ప్రయోజనాలను ఒకరు కాపాడుకొంటూ, బహుజనులకు మాత్రం ఒక ఆదిపత్య పార్టీవారు, మరొక ఆదిపత్య పార్టీకి ప్రత్యర్థులుగా అనిపించేటట్టు, కనిపించేటట్టు, మిత్ర లాభం చేసుకుని చేసుకుంటూ, మూలవాసీ సమాజాన్ని నిరంతరం, శాశ్వత శత్రువులుగా, తమలో తాము కలహించుకునే విధంగా, దాడులు, ప్రతి దాడులు చేసుకుంటూ, ఒకే రక్తానికి, ఒకే జాతికి చెందిన వారు నిరంతరం సంఘర్షణలకు గురి అయ్యే విధంగా, ఒకరి పట్ల ఒకరు ఏహ్యాభావం కలిగి ఉండటానికి, బ్రాహ్మణీయ కులాల వద్ద ఉన్న ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా బ్రాహ్మణీయ భావజాలం చేసే, కుట్రపూరితమైన ఒక మాయల మంత్రం, మీడియా జిమ్మిక్.మొఘలులు 600 సంవత్సరాల సుదీర్ఘ పరిపాలనలో, బ్రాహ్మణులు తమ కుమార్తెలను, మొఘలులకు వివాహంగా ఇచ్చి, మొఘలుల ఆస్థానంలో బ్రాహ్మణులే స్వయంగా, మంత్రులుగా మారారు. కుల వ్యవస్థను పటిష్టంగా అమలు చేయటం వలన, మూలవాసుల సమాజంలో ఎలాంటి మార్పులు రాలేదు. తదుపరి పాలకులుగా వచ్చిన బ్రిటిష్ వారు మొదట్లో బ్రాహ్మణులకే ప్రాతినిధ్యం ఇచ్చి, బ్రాహ్మణులు చెప్పినట్లే చేసినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సామాజిక మార్పులకు అనుగుణంగా కొన్ని ప్రాథమిక హక్కులు మూలవాసులకు ఇవ్వడంతోనే, బ్రాహ్మణులు మొట్టమొదటిగా సిపాయిల తిరుగుబాటుతో పాటు, బ్రాహ్మణులే పాలకులుగా మారుటకు కాంగ్రెస్ పార్టీని స్థాపించుకుని స్వాతంత్ర్యం పోరాటం ప్రారంభించారు.లిరాజ్యాధికారం మూలవాసులకు అందకుండా చేయడానికే, బ్రాహ్మణులే స్వయంగా వామపక్షాల పార్టీల పేరుతో సిపిఎం, సిపిఐ, తదుపరి జనసంఘ్, ఇప్పటి భారతీయ జనతా పార్టీ తృణమూల్ కాంగ్రెస్ లాంటి బ్రాహ్మణులే స్వయంగా ఏర్పాటు చేసుకున్నారు.లిబ్రాహ్మణుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిన ఎగువ శూద్రులు అయినా, కమ్మ, రెడ్డి, కాపు, వెలమలాంటి ఆధిపత్య కులాలవారు మొదట్లో బ్రాహ్మణుల పార్టీలోనే చేరి, అధికారం చేబట్టి, తదుపరి ఎగువ శూద్రులు స్వయంగా రంగంలోకి దిగి, కమ్మ, రెడ్డి, కాపు, వెలమ ఇతర ఆదిపత్య కులాల కాంబినేషన్ తో తెలుగుదేశం, వైసిపి, తెరాసలాంటి పార్టీలను స్థాపించుకుని బహుజనులు నుండి ఏ పార్టీని ఎదగకుండా చేయటానికి తామేదో బద్ధ శత్రువులు అయినట్లు నటిస్తూ, తమ చెప్పుచేతల్లో ఉన్న మీడియా ద్వారా, బహుజనులను గందరగోళంలోకి నెట్టి, ప్రతి గ్రామంలో బహుజనులు, తమలో తామే శత్రువులుగా మారేటట్లు చేసినారు. ఇంకా సులభంగా అర్థం చేసుకోవాలంటే ప్రతి గ్రామంలో ఒకే కులంలోని వారు తెలుగుదేశం మాలలుగా, వైసిపి మాలలుగా, లేక తెలుగుదేశం మాదిగలు, వైసీపీ మాదిగలుగా, తెలుగుదేశం బీసీలు, వైసీపీ బీసీలుగా, తెలుగుదేశం ముస్లిములు, వైసీపీ ముస్లిములు మారి వారిలో వారే కలహించుకుంటూ శత్రువులుగా మారుతూ నిరంతరం ఘర్షణలోకి రాజకీయ నాయకులు నెట్టుతూ ఉంటారు.బ్రాహ్మణీయ పార్టీలకుగానీ, ఎగువ శూద్రులు స్థాపించుకున్న పార్టీలు, బహుజనుల సమస్యలను ఎన్నటికీ ఎజెండాగా తీసుకోవు.

1. టిడిపి అమరావతి రాజధానిలో 4,500 ఎకరాలు షెడ్యూల్ కులాల అసైన్డ్ ల్యాండ్స్ తీసుకున్న అంశం గాని, అలాగే వైసిపి ప్రభుత్వం ఇప్పుడు 11 వేల ఎకరాల అసైన్డ్ ల్యాండ్స్ ను స్వాధీనం చేసుకొని ఇళ్ల స్థలాలకు కేటాయించిన అంశం బ్రాహ్మణీయ పార్టీలకు ఎజెండాగా అనిపించదు.లి

2. 2013లో సబ్ ప్లాన్ నిధులచట్టానికి చట్టబద్ధత కల్పించినప్పటికీ తెలుగుదేశం ప్రభుత్వంగాని, ఇప్పటి వైసిపి ప్రభుత్వం, ఎస్సీ, ఎస్టీలకు ఖర్చుపెట్టిన నిధులన్నిటినీ పూర్తిగా దారి మళ్లిస్తున్నారు. అవి ఏ పార్టీకి ఎజెండా అంశంగా ఉండనే ఉండవు.లి

3. జీవో నెంబర్ 77 ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్నత విద్య చదవకుండా చేయటానికి, వైసీపీ ప్రభుత్వం అడ్డుకుంటే దానిని గట్టిగా అడ్డుకొంటానికి టిడిపి, బిజెపి ఇతర వామపక్షాలు సమర్థించడం బహుజనులు ఉన్నత విద్య చదవకుండా ఉండడానికే అని అర్థం చేసుకోవాలి.లి

4.టిడిపి రాజకీయాలు తమ కమ్మ వారికి చెందిన అమరావతి భూములను సంరక్షించుకోవాలి అనే ఎజెండాతో తిరుగుతూ ఉంటే, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం తమ రాజధానిని విశాఖపట్నంకు మార్చి, తమ ఆధిపత్యాన్ని స్థాపించుకుని ప్రయత్నం చేస్తున్నాయి.లి

5.826 కోట్ల రుణ మోసం కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎంపీ రఘురామ కృష్ణంరాజుపై సిబిఐ కేసు నమోదు.లి

ఉత్తరా కన్నడ జిల్లాలో 300 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం వైసీపీ ఎంపి కనుమూరి రఘురామ కృష్ణంరాజు కంపెనీకి మళ్లించడం ద్వారా ప్రజా నిధులను, దారి మళ్లించడానికి సంబంధించినది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నేతృత్వంలోని బ్యాంకుల కన్సార్టియంలో ఇందు–బరత్ థర్మల్ పవర్ లిమిటెడ్ 826 కోట్ల రూపాయల రుణ ఎగవేత కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి రఘు రామకృష్ణ రాజు, అతని భార్య మరియు మరో 9 మందిపై కేసు నమోదు చేసింది.లిఈ ఆర్థిక నేరగాడు, సనాతన ముసుగులో బీజేపీకి దగ్గరయ్యి, ఇష్టమొచ్చినట్లు బూతులు ఆడుతూ, కుల అహంభావంతో బలిసి, బహుజనుల పిల్లలకు మేలు జరగకుండా ఉండటానికి నిజాయితీగల ఆఫీసర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ పై తప్పుడు ఫిర్యాదులు చేయడాన్ని, ఖండిస్తూ, నిరసనగా ఏలూరు నడిబొడ్డున ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేస్తే, ఒక్క కమ్మ, రెడ్డి మీడియా లేక బ్రాహ్మణ మీడియా, వామపక్ష మీడియా ఆ విషయాన్ని వార్తగా ప్రచురించక పోవడంతోనే వాళ్లకు తమ కులస్థులకు అగౌరవం కలగకుండా ప్రజలకు ఆ వార్త చేరకుండా ఉండటాని కొరకే, ఏ ఒక్క పత్రిక ప్రచురణ చెయ్యలేదు.లి

ఈ ఉదంతంతో ఆధిపత్య కుల పార్టీలన్నీ రాజకీయంగా ఒకటేనని,

బహుజన పార్టీలను రాజకీయంగా ఎదగకుండా చేయడానికి ఆధిపత్య కులాలవారే తమలో తాము బయటకు కనబడే విధంగా శత్రువులుగా భావించుకుంటూ, అంతర్గతంగా ఒకరికొకరు సహకరించుకుంటూ మూలవాసి సమాజాన్ని మోసం చేస్తూ ఉంటారు.లి

బాపట్ల పార్లమెంటు సభ్యుడు నందిగం సురేష్ అండదండలతో బహుజన పరిరక్షణ సమితి వంద రోజులు పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు ఉద్యమం చేస్తున్నారు. ఆ శిబిరంలో పనిచేస్తున్న ఏ ఒక్క నాయకుడు కూడా వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన 15 స్కీములపై నోరు మెదపకపోవడం రాజకీయ దురుద్దేశంతోనే కూడుకున్నది. సచ్చీలత, నిజాయితీ కలిగిన నాయకులు ఏ శిబిరంలో ఉన్న తమ జాతులకు నష్టం కలిగితే ప్రశ్నిస్తారు. కానీ గమ్మత్తుగా ఉలుకుగాని, పలుకుగాని రెండు శిబిరాల్లో పనిచేస్తున్న నాయకులకు సామాజిక స్పృహ ఉందా ఉంటే అది స్పష్టంగా లేదని తేటతెల్లమవుతుంది.లి

మార్చి 22వ తారీఖున విజయవాడ నగరంలో సాంఘిక సంక్షేమ శాఖలో రద్దయిన 15 స్కీముల పై ధర్నా చేస్తే బ్రాహ్మణ, రెడ్డి, కమ్మ, వామపక్ష మీడియాలు ఆ వార్తను ప్రచురించక పోవడంతో ఆధిపత్య కులాలకు చెందిన మీడియా వారందరూ తమ కులాల ప్రయోజనం కోసమే రాజకీయ పార్టీలు పెట్టుకున్నారు గానీ బహుజనుల కులాల కొరకు కాదు అన్నది స్పష్టంగా నిరూపితమైంది.

అమరావతి పరిరక్షణ సమితి అనే పేరుతో సంవత్సరంపైగా టిడిపి ఆధ్వర్యంలో నడుస్తున్న మరొక శిబిరంలో, బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు అనేక మంది పనిచేస్తున్నారు. ఆ శిబిరంలో బిజెపి, జనసేన, వామపక్షాలు కమ్మవారి ప్రయోజనాలను కాపాడుటకు, కమ్మ వారి భూములను పరిరక్షించే ఉద్యమాన్ని చేస్తూ, బహుజనులకు నష్టం కలుగుతుంటే అచేతనంగా, గుంభనంగా వ్యవహరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం సుమారు 55 వేల ఇళ్ల పట్టాలను బిసి,ఎస్సీ,ఎస్టీలకు రాజధానిలో ఇస్తానంటే దాన్ని అడ్డుకుంటాననికి, వామపక్షాలతో సహా హైకోర్టులో, బహుజనులు అమరావతిలో ఇళ్లస్థలాలు ఇస్తే సామాజిక అసమతుల్యత ఏర్పడుతుందని వాదించటం చారిత్రాత్మక దుర్దినం. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా బహుజనులకు రావాల్సిన పథాకాలను నిర్వీర్యం చేస్తూ ఉంటే ఆ సమస్యలపై ముఖ్యంగా పనిచేయాల్సిన, టిడిపి శిబిరంలోని బహుజన నాయకత్వం ఆ పనిని విస్మరించి, బాబు భజన చేయడం, బహుజనులను వంచించడమే.

బహుజనుల సమస్యలను కేంద్రీకృతంగా ముఖ్యమైన ఎజెండాతో పనిచేయాల్సిన, సంఘాలు, పార్టీలు ఆ ముఖ్యమైన సమస్యలను గాలికి వదిలి వేయడం వారి మానసిక బానిసత్వానికి, చెంచాయుగాన్ని పటిష్టం చేసే ప్రయత్నం.

బేతాళ సుదర్శనం
ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరం
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వర్కింగ్
ప్రెసిడెంట్

తహసిల్దార్ రామకృష్ణను పరామర్శించిన మద్దెల, కూసపాటి

కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 26, ప్రజాపాలన ప్రతినిధి: ఈసృష్టిలో తన బిడ్డలకోసం అహర్నిశలు శ్రమించి అణువణువు ధారపోసి బిడ్డలను పెంచి పోషించడంలో సర్వస్వం త్యాగం చేసే త్యాగ మయి అనురాగమయి కంటికి కనిపించే దేవత కన్న తల్లి అని అటువంటి మాతృమూర్తి వియోగం భర్తీ చేయలేనిదని భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు ఇటీవల అకాల మృతి చెందిన కొత్తగూడెం సహా సహా సిల్దార్ శ్రీ పంతంగి రామకృష్ణ గారి మాతృమూర్తి స్వర్గీయ శ్రీమతి అన్నపూర్ణ గారి అకాల మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ 26 03 2021 నాడు స్మశాన వాటిక వద్ద గల చితాభస్మం వద్ద మద్దెల మరియు కూ సపాటి పుష్పాలు మరియు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు ఈ

కన్నతల్లి ప్రేమ అపూర్వమైనది

భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్

సందర్భంగా మద్దెల మాట్లాడుతూ ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలను కని వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దడం వారిని సమాజానికి ఉపయోగపడే విధంగా వారిని నిలబెట్టడం ఎంతో గొప్ప విషయమని ఆ మాతృమూర్తి ఆకాంక్షతోనే ఎదిగి నశ్రీ రామకృష్ణ మంచి మనిషిగా గొప్ప పరిపాలనాదక్షుడు గా సేవ తత్పరుడు గా స్నేహశీలి గా పేరుప్రఖ్యాతులు పొందడం ఎంతో గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు శ్రీ రామకృష్ణ గారి కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు ఈ పరామర్శ కార్యక్రమంలో తహ సిల్దార్ రామకృష్ణ భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్ గౌరవాధ్యక్షులు కూ సపాటి శ్రీనివాస్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు గౌరవ సలహాదారుడు సబ్బారపు మధుసూదన్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి:ఆర్ డి ఓ వినోద్ కుమార్

మల్లాపూర్, మార్చి 26 (ప్రజాపాలన ప్రతినిధి) : గ్రామాల్లో పల్లెప్రగతితో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరూ శ్రమిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవో వినోద్‌కుమార్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం మల్లాపూర్ మండలంలోని వాల్గొండ, వాల్గొండతండా, వెంకట్రావుపేట్, సాతరం, ఓబులాపురం తండా గ్రామాలలో మండల అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. పల్లె ప్రకృతి వనాల సంరక్షణ, కంపోస్ట్ షెడ్ల నిర్వహణపై అధికారులకుదిశా నిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం పనులను నిర్వహిస్తున్న అధికారులను, కూలీలను పనుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతివనం, వైకుంఠదామాలు, ఇంకుడు గుంతలు, డంపింగ్ యార్డు నిర్మాణ పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ రాజ శ్రీనివాస్, ఎం పి ఓ జగదీశ్వర్, ఏ పీ ఓ సతీష్, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, టి ఏ లు, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

మేడిపల్లి, మార్చి26 (ప్రజాపాలన ప్రతినిధి) : చిలుకానగర్ డివిజన్ గణేష్ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. చాలా కాలంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవ్వడం వల్ల కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. కాలనీవాసులు డ్రైనేజీ సమస్య గురించి కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈమేరకు కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారంతో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్లు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతో పాటు డివిజన్ అద్యక్షులు బన్నాల ప్రవీన్ ముదిరాజ్ ,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, మాస శేఖర్, అల్లిబిల్లి మహేందర్, బింగి శ్రీనివాస్ , పుష్ప రాజ్ , బీరప్పగడ్డ బాలు, బానోత్ సంతోష్ పాల్గొన్నారు.

అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 26 (ప్రజా పాలన) : జిల్లాలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణపు పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో ఆర్ అండ్ బి అధికారులతో జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన నిర్మాణపు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మంజూరై అసంపూర్తిగా ఉన్న రోడ్లు, బ్రిడ్జిలు, భవనాల నిర్మాణపు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీనివాస్ రావు, ఈఈ లాల్ సింగ్, డిఈ శ్రీధర్ రెడ్డి, ఏఈ లు వికారాబాద్ ఆర్డిఒ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్ ప్రశాంతం

పట్టణంలో బైక్ ర్యాలీ – సిపిఐ

ప్రజాపాలన – క్యాతన పల్లి, 26 మార్చి: పురపాలక సంఘం రామకృష్ణాపూర్ పట్టణంలో సిపిఐ పట్టణ కమిటి ఆధ్వర్యంలో భారత్ బంద్ లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ లతో కలిసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరుపై మండిపడ్డారు. ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్ ను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. దేశ సంపద, ఆర్థిక వ్యవస్థను అధానీ, అంబానీలకు ప్రభత్వాలు తాకట్టు పెడుతున్నాయని అన్నారు.వాడ వాడ తిరుగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని యెండకట్టారు,ప్రజలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నరాని తెలిపారు,పట్టణం లోని వాణిజ్య వ్యాపార సంస్థలు బంద్ లో పాల్గొనడం ప్రజల ఐక్యామాథ్యనికి నిదర్శనం అన్నారు, మిట్టపల్లి పౌల్, వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, దుర్గం దేవదాస్, గోపు సారయ్య, ఈరవేని రవీందర్, మామిడి గోపి తదితరులు పాల్గొన్నారు.

మాతృదేవోభవ ఆశ్రమ పౌండర్ కు నేషనల్ సేవ రత్న అవార్డు

బాలాపూర్ :(ప్రతినిధి) ప్రజాపాలన : వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృదేవోభవ ఆశ్రమ నిర్వాహకులు నేషనల్ సేవా రత్న అవార్డు. హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో శుక్రవారం నాడు వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వి.ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలను అందించిన వారికి నేషనల్ సేవా రత్న అవార్డుల నుఅందజేయడం జరిగింది. ఇందులో భాగంగా నాదర్గుల్ గ్రామంలో ఉన్న మాతృదేవోభవ ఆశ్రమం ఫౌండర్ డా,,గట్టు గిరి కి నేషనల్ సేవ రత్న అవార్డు ను వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ ముఖ్య అతిధులు ఐపీఎస్ రిటైర్డ్ మల్లెల బాబురావు చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాతృదేవోభవ పౌండర్ గట్టి గిరి మాట్లాడుతూ .....ఈ అవార్డు ను అందుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడ మరిన్ని సేవాకార్యక్రమాలను విస్తృతపరుస్తూ,మరింతమందికి సహాయం,సహాకరములు అందిస్తానని తెలియజేస్తూ, నేను చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి నాకు ఈ అవార్డు ఇచ్చినందుకు పేరుపేరునా మనస్ఫూర్తిగా వల్లూరి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి

బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజా పాలన : ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రావు జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా జరపాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నీ కోరారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గజ్జల రామచందర్, మాజీ ప్రెసిడెంట్ మాధురి శ్రీనివాన్ కలిసి మర్యాదపూర్వకంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో కలిసి ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలకు, అదేవిధంగా ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఐదు లక్షల రూపాయల నిధులను మీర్ పేట్ లో ఆ కార్యక్రమాలను దిగ్విజయంగా చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని రిక్వెస్ట్ గా కోరారు. ప్రభుత్వం అధికారికంగా వేడుకలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గజ్జల రామచందర్, మాజీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మాధురి శ్రీనివాస్, జే. మహేష్, జయనందం, ఎం. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో పాక్షికంగా భారత్ బంద్

పాలేరు (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 26 :దేశ వ్యాప్తంగా చేపట్టిన భారత్ బంద్ లో భాగంగా ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లోని ఖమ్మం రూరల్ తిరుమలాయపాలెం కూసుమంచి నేలకొండపల్లి మండలాల పరిధిలోని నాలుగు మండలాల్లో నామమాత్రం గా సాగిన భారత్ బంద్ ప్రభుత్వ ఆఫీసులు మినహా. కొంతసేపు బస్ లు లారీలు దుకాణాలు షాపులు బంద్ పాటించినా ఆతర్వాత యదావిధిగా.. బస్సులు. లారీలు. దుకాణాలు కొనసాగాయి. అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నాయకులు ఖమ్మం-కోదాడ, ఖమ్మం-వరంగల్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకో సందర్భంగా రహదారిపై ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. బంద్ సందర్భంగా కూసుమంచి సీఐ సతీష్, రూరల్ సీఐ సత్యనారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు....

అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి

మధిర మార్చి 26 ప్రజా పాలన ప్రతినిధి : అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని అలాగే పేరిగినటువంటి నిత్యావసర వస్తువుల ధరలు మరియు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన భారత్ బంద్ విజయవంతం చేసినటువంటి వ్యాపార విద్య, బాంకిగ్, ప్రైవేట్ సంస్థలు మరియు యాజమన్యాల కుమధిర మండల మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మిరియాలు రమణ గుప్త కృతజ్ఞతలు తేలియజేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మండల అధ్యక్షులు దా రా బాలరాజు యుూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అద్దంకి రవి కుమార్ ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు కొరంపల్లి చంటి మైనారిటీ మండల అధ్యక్షుడు %ం౧% పయా జ్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే జాంగిర్ మాజీ సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్ సొసైటీ డైరెక్టర్స్ వనమా పిచ్చయ్య కనక పూడి కరుణాకర్ సర్పంచులు కర్ణాటక రామారావు ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు ఆవుల కిరణ్ సూర్యదేవర కోటేశ్వరరావు ఆవుల కృష్ణ చింతమల శ్రీనివాస్ కరివేద రాంబాబు పోచేపల్లి శంకర్ కొంగర వెంకటేశ్వరరావు బొర్రా శ్రీనివాసరావు బొల్లేపోగు సత్యా నందం జింకల కోటేశ్వరరావు గుడెల్లి నాగరాజు కరిముళ్ళ సంప సాల రామకృష్ణ శాసనాల శ్రీను మైలవరపు చక్రి తదితర నాయకులు పాల్గన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పాటి బండ్ల సీతయ్య మృతికి పలు పార్టీల నాయకుల నివాళులు

మధిర మార్చి 26 ప్రజా పాలన ప్రతినిధి మధిర నియోజకవర్గం మధిర మండలం దెందుకూరు గ్రామ వాస్తవ్యులు, తెలుగుదేశం వీరాభిమాని 1983 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన జనరల్ ఎన్నికలలో తెలుగుదేశం అధికారంలోకి రావాలని మహానుభావుడు ఎన్టీ ఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకొని తాను నిరుపేద రైతు అయినప్పటికీ తనకున్న ఒకే ఒక్క కోడెదూడను అమ్మి తెలుగుదేశం పార్టీ గెలవాలని విరాళం ఇచ్చిన మహామనిషి, గ్రామస్తులందరూ అభిమానించే శ్రీ పాతిబండ్ల సీతయ్య (98) గారి మృతి(ఈరో జు 26/03/2021 ఉదయం 9ది గంటలకు) గ్రామానికే తీరని లోటు అని ప్రకటించి వారి భౌతిక కాయాన్ని దర్శించుకొని తెలుగుదేశం జెండా కప్పి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపి అంతిమయాత్ర ,అంత్యక్రియలలో పాల్గొని తుది వీడ్కోలు పలికిన నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గంజి నారాయణరావు గుర్రం రామారావు మల్లాది వాసు మల్లాది హనుమంతరావు మై నీడి జగన్మోహన్ రావు అయితం రామారావు శరత్ హనుమంతరావు నందిపాటి భాస్కరరావు తదితరులు

మోదీ మొండి వైఖరికి నిరసనగా భారత్ బంద్

పాలేరు(ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 26 :ఖమ్మం జిల్లా:– నేలకొండపల్లి మండలం లో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో నాలుగు నెలల నుంచి రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా నేలకొండపల్లి మండలం లో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలు కార్పొరేటర్ సంస్థలకి లాభం కలిగే లాగా ఉన్నాయి నాలుగు నెలల నుంచి ఢిల్లీలో రైతులు చలో సైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారు నరేంద్ర మోడీ మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు ఇప్పటికే 350 మంది రైతులు చనిపోయారు పెంచిన నిత్యావసర సరుకులు రేట్లు పెరిగాయి గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు పెరిగాయి రైతులకు న్యాయం జరిగేవరకూ పోరాడతాం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు గ్యాస్ ధరలు తగ్గించే దాకా కాంగ్రెస్ పార్టీ తరపున పోరాడతాం అని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, సి వై పుల్లయ్య, పి రామదాసు, కాంగ్రెస్ పార్టీ నుండి. మామిడి వెంకన్న, బచ్చల కూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ రవి గుగులోత్ విస్తృత పర్యటన

బీరుపూర్/సారంగాపూర్, మర్చి 25 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ సారంగాపూర్ మండలాల్లో జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి గుగులోత్ విస్తృతంగా పర్యటించారు. చిన్నకోవాయి కందేనకుంటా రంగాసాగర్ తాల్లధర్మారం భిమారెడ్డి గూడెం పోచంపేట్ సారంగాపూర్ తదితర గ్రామాల్లో పల్లెప్రకృతి వనాలు క్రిమాటోరియం తదితర జరుగుతున్న పనులను పర్యటించి పరిశీలించి పలు అంశాలపై సలహాలు సూచనలు చేసి త్వరలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటిసి పాత పద్మ పిడి లక్ష్మీనారాయణ తహశీల్దార్ శ్రీలత అరిపుద్దీన్ ఎంపీడీవో పుల్లారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా నాగ పల్లి లక్ష్మీ నరసింహుడి కళ్యాణం

వెల్గటూర్, మార్చి 26(ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామ శ్రీ నాగ పల్లి లక్ష్మీ నరసింహుడి కళ్యాణం అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ప్రాబోదిగా, విశ్వక్సేన వీధి, ఛతు: స్థానార్చన: ఎదుర్కోలు,కిషన్ రావు పేట గ్రామం నుండి ఉత్సవమూర్తుల కోలాటలతో,నృత్య భజనలతో శోభా యాత్రతో కళ్యాణ మంటపానికి ఆహ్వానం, వసంతోత్సవం మరియు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఉబయ వేదాంత సూర్య పంచాంగ కర్త శ్రీ జగన్నాథం విష్ణువర్ధనా ఆచార్యుల దివ్య కరములతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సింహాచలం మురళీధర స్వామి, స్థానాచార్యులు తిరునాహరి శ్రీనివాసాచార్య, ఆలయ అర్చకులు జగన్నాథం శ్రీనివాసాచార్య, ఆలయ చైర్మన్ పూదరి రమేష్, కార్యదర్శి అల్లునూరి సతీష్, సర్పంచ్ మెరుగు కొమురయ్య, ఎం.పీ.టీ.సీ సప్న జ్యోతి రాజు, ధర్మ కర్తలు దాసరపు రామచంద్రరావు, అన్నమనేని గజేంద్ర రావు, గౌరీ లక్ష్మీనారాయణ, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కుమ్మరి వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు నక్క హనుమాడ్లు, పులి ఎల్లయ్య దావన పెల్లి రమేష్ భోగి సాగర్, బావనపెల్లి హరీష్, పులి ప్రశాంత్, అలుగునూరి మల్లేశం, స్వర్గీయ శ్రీ మల్రాజు మాధవరావు వెంకటమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఎస్.కె.ఆర్ స్టోన్ క్రషర్ మాదాడి కిషోర్ కుమార్ కరీంనగర్ గారు మల్ రాజ్ రామ్మోహన్ రావు రాంపూర్ వారికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.శ్రియఃజగన్నాధ వేద పాఠశాల వేదే విద్యార్థులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనముఅర్చకులు నిర్వహించారు.

నాగ పల్లి నరసింహుడి గిరిప్రదక్షిణ

వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామ శ్రీ నాగ పెల్లి లక్ష్మీ నరసింహుడి గిరిప్రదక్షిణ శుక్రవారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ప్రాబోదిగా, విశ్వక్సేన వీధి, ఛతు: స్థానార్చన: అవరిష్ట క్షయంన హెూమవిధి బలిహరణం అప్రతిరధ యోగ చైతన్య హెూమం, తీర్థ ప్రసాద వితరణ కన్నుల పండువగా నిర్వహించారు. ఉబయ వేదాంత సూర్య పంచాంగ కర్త శ్రీ జగన్నాథం విష్ణువర్ధనా ఆచార్యుల దివ్య కరములతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సింహాచలం మురళీధర స్వామి, స్థానాచార్యులు తిరునాహరి శ్రీనివాసాచార్య, ఆలయ అర్చకులు జగన్నాథం శ్రీనివాసాచార్య, అర్చకులు జగన్నాథం నరసింహస్వామి, ఆలయ చైర్మన్ పూదరి రమేష్, కార్యదర్శి అల్గునూరి సతీష్, సర్పంచ్ మెరుగు కొమురయ్య, ఎం.పీ.టీ.సీ సప్న జ్యోతి రాజు, ధర్మ కర్తలు దాసరపు రామచంద్రరావు, అన్నమనేని గజేంద్ర రావు, గౌరీ లక్ష్మీనారాయణ, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కుమ్మరి వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు నక్క హనుమాడ్లు, పులి ఎల్లయ్య దావన పెల్లి రమేష్ భోగి సాగర్, బావనపెల్లి హరీష్, పులి ప్రశాంత్, అలుగునూరి మల్లేశం, శ్రియఃజగన్నాధ వేదపాఠశాల వేదే విద్యార్థులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనము అర్చకులు నిర్వహించారు.

గొల్లపల్లి మండలం లో పోషణ పక్వాడా

కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం పంపిణీ

గొల్లపల్లి, మార్చి 26 (ప్రజాపాలన ప్రతినిధి):గొల్లపల్లిమండలం లోని అన్ని గ్రామాల్లో నిఅంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షములో భాగంగా పోషణపక్వాడ్ ? కార్యాక్రమంలోభాగంగా పిల్లలకు గర్భిణీ బాలింతలకు కిశోర బాలికలకు లోప పోషణ బరువుపెరుగుదలవాటి ప్రాముఖ్యత గురించి ఆరోగ్య విషయాల మీద వివరిస్తూ అంగన్వాడి సూపర్వైజర్ మమతరెడ్డి పోషణ అభియాన్ అధికారి లక్ష్మణ్ కోవిడ్19 సూచనలు చేశారు.అనంతరం పోషకాహారం సర్పంచుల? ద్వారా పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో సమస్త సర్పంచులు ఉప సర్పంచు లు ఎంపీటీసీలు కార్యదర్శులు వార్డు సభ్యులు ఆశ వర్కర్లు పిల్లలు తల్లులు గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

గొల్లపల్లి, మార్చి 26 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న గంటల ప్రాతిపదికన పనిచేస్తున్న హెచ్బిటి ఉపాధ్యాయులకు గత సంవత్సరం ఆగస్టు 27వ తేదీ నుండి ఇప్పటివరకు జీతాలు రాకపోవడం వలన ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాను. కావున మేము విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మా సొంత ఖర్చులతో ఇప్పటివరకు పాఠశాలకు హాజరై ఆన్లైన్ క్లాసులకుమరియు ప్రత్యక్ష బోధన చేయడం జరిగింది కానీ మాకు జీతాలు రానందున ఈరోజు జిల్లా కలెక్టర్ కు మరియు విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అలాగే మా సమస్యల పైన అనగా మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. అలాగేసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. మరియు ప్రతి సంవత్సరం మమ్మల్ని విధిగా రెన్యువల్ చేయాలి.హెచ్ పి టి పదాన్ని తొలగించి దాని స్థానంలో ఒప్పంద లేదా పొరుగు సేవల ఉపాధ్యాయులుగా గుర్తించాలని అధికారులను కోరడం జరిగింది. వేతన బకాయిలను తక్షణమే విడుదల చేసి మమ్మలని ,మా కుటుంబాలను ఆదుకోవాలని ఈరోజు కలెక్టర్ కు విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .

శ్రీ అనంత పద్మనాభ స్వామి భూమి ఆక్రమణ

ఆలయం ఫౌండర్ ఎన్.పద్మనాభం, ఈవో శేఖర్ గౌడ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 26 (ప్రజా పాలన) : శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయానికి చెందిన భూమి ఆక్రమణకు గురైందని ఆలయం ఫౌండర్ ఎన్.పద్మనాభం ఈవో శేఖర్ గౌడ్ లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలంపల్లిలో సర్వే నంబర్ 2 లో 2.14 ఎకరాల భూమి కలదని వివరించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆలయ భూమిలో ఆలంపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్ళుటకు రోడ్డు వేశారని తెలిపారు. శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయానికి చెందిన భూమిని ఎవరు కూడా ఆక్రమించకుండా తగు రక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో, ఆర్డీవో, పోలీసులకు ఆలయం ఫౌండర్ ఎన్.పద్మనాభం, ఈవో శేఖర్ గౌడ్ లు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు పోలీసుల సమక్షంలో ఆలయానికి చెందిన భూమిలో వేసిన రోడ్డు మార్గాన్ని తొలగించారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కందాల మరియు డిసిసిబి చైర్మన్ సహకారంతో సొసైటీని అభివృద్ధి పదములో నిలుపుతాంాసంశెట్టి వెంకటేశ్వర్లు

పాలేరు(ప్రజాపాలన ప్రతినిధి)మార్చి 26ఖమ్మం జిల్లా:- కూసుమంచి మండలం పాలేరు లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కల్లూరు గూడెం సొసైటీ మహాజన సభ సమావేశంలో సొసైటీ చైర్మన్ వానంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి గారి సహాయ సహకారాలు మరియు డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం గారి సహకారంతో సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తాననిరైతులకు అందుబాటులో ఉండే సేవ చేస్తాననిరైతులకు సొసైటీ ద్వారా కొత్త రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు.సొసైటీ కి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను సభ ముందు తెలిపారు.ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ బజ్జూరి మల్లారెడ్డి,సొసైటీ డైరెక్టర్స్,సోసైటీ సీఈఓ అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సొసైటీ మాజీ చైర్మన్ వెల్లంపల్లి అశోక్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బానోతు రామ్ కుమార్ చాట్ల పరశురామ్ సి.డి.సి చైర్మన్ జుకూరి గోపాలరావు అలివేలమ్మ గద్దె ఝాన్సీ చౌదరి యం.పి. టి.సి. మాదాస్ ఉపేందర్ రైతులు పాల్గొన్నారు.

నాదర్గుల్ సాయిబాబా ఆలయంలో పంచమ వార్షికోత్సవ ఉత్సవాలు

బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజా పాలన : నాదర్ గుల్ గ్రామంలో ఉన్నటువంటి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ నిర్వహించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో ఉన్నటువంటి సాయిబాబా ఆలయంలో పంచమ వార్షికోత్సవం సందర్భంగా మూడోరోజున ప్రత్యేక పూజలో హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి కి పూర్ణ కుంభాభిషేకం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మర్రి అంజిరెడ్డి వచ్చిన అతిథులకు శాలువతో సన్మానించారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ... కరోనా మహమ్మారి మరోసారి విజృంభించకుండా సాయికృప ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. అందెల శ్రీరాములు మాట్లాడుతూ.... యావత్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుని మనస్ఫూర్తిగా ధ్యానించాలినీ అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, దడిగె శంకర్, పద్మ ఐలయ్య యాదవ్, ఏనుగు రాంరెడ్డి, పాల్వాయి అశోక్, మంత్రి మహేశ్ ముదిరాజ్, నిమ్మల రవికాంత్ గౌడ్, లింగం యాదవ్, కొండల్, నెమలి సోనూ తదితరులు కాల నీల భక్తులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

భారత్ బంద్‌లో పాల్గొన అఖిలపక్ష నాయకులు

మధిర మార్చి 26 ప్రజా పాలన ప్రతినిధి : భారత్ బంద్ లో పాల్గొన అఖిలపక్ష నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిషోర్, మండల టౌన్ అధ్యక్షులు మిరియాల.రమనగుప్త మండల టీడీపీ టౌన్ అధ్యక్షులు మలాది. హనుమంతురావు,టీడీపీ మండల అధ్యక్షులు మార్నిడి.పుల్లారావు, సీపీఐ టౌన్ అధ్యక్షులు బెజవాడ.రవి,సీపీఎం టౌన్ అధ్యక్షులు శీలం.నరసింహారావు,మండల సీపీఎం అధ్యక్షులు మంద.సైదులు,మండల %ూజ%సెల్ అధ్యక్షలు దార.బాలరాజు,మండల నాయకులు, మండల.సేవాదల్.అధ్యక్షులు ఆదూరి.శ్రీనివాస్, సూర్యదేవర.కోటేశ్వరావు, ఆవుల.కిరణ్,కర్నాటి.రామారావు,చింతమాల .శ్రీనివాసరావు,కరివేద. రాంబాబు,ఆళ్ల.కృష్ణ, కోరంపల్లి.చంటి,పోతేపల్లి. శంకరావు, జహంగీర్ ,కనకపూడి. కరుణాకర్,వనామా.పిచ్చయ్య పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలిపొందిన భైరవభట్ల శ్రీనివాసరావు

మధిర మార్చి 26 ప్రజా పాలన ప్రతినిధి : మధిర బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో మొత్తం 32 ఓట్లకు గాను 32 ఓట్లు పోలయ్యాయి. అందులో భైరవభట్ల శ్రీనివాసరావుకు 21 ఓట్లు రాగా బోజెడ్ల పుల్లారావు పుల్లారావు కు 11 ఓట్లు వచ్చాయి. కాగా పది ఓట్లు మెజార్టీతో భైరవభట్ల శ్రీనివాసరావు గెలుపొందిన ట్లు ఎన్నికల అధికారి మధుసూదన్ రావు ప్రకటించారు శ్రీనివాస్ మాట్లాడుతు తూ నన్ను గెలిపించినందుకు అందరికీ. అడ్వకేట్స్ అందరికీ ధన్యవాదాలుఇదే సందర్భంగా మాట్లాడుతూఅదేవిధంగా బార్ అసోసియేషన్ లోని మిగిలిన పదవులకు ప్రధాన కార్యదర్శిగా %ూ%.విజయలక్ష్మి కుమారి, ఉపాధ్యక్షులుగా %ు%. వెంకట్రావు జాయింట్ సెక్రటరీగా పుట్టా శ్రీనివాస్ కోశాధికారిగా కోటా జ్ఞానేశ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు..

లొత్తునూర్ లో పల్లెప్రగతి గ్రామావికాసం కార్యక్రమనిర్వహణ

గోల్లపల్లి, మార్చి 26 (ప్రజాపాలన ప్రతినిధి):గొల్లపల్లిమండలం లొత్తునూర్ గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మార్గదర్శనం లో పల్లెప్రగతి గ్రామావికాసం కార్యక్రమాన్ని పురస్కరించుకుని సర్పంచ్ గుంటుకుల మహేశ్వరి అధ్యక్షతన ఉదయం గ్రామసభ నిర్వహించారు.ముఖ్యఅధితిగా విచ్చేసిన ఎంపీపీ నక్క శంకర్ మాట్లాడుతూ గ్రామా అభివృద్ధి కావాలంటే ప్రజలు ప్రభుత్వ భాగస్వామ్యం తప్పనిసరి అని అనేక విషయాలు వివరించారు. అనంతరం మండల అభివృద్ధి బృందం సభ్యులు గ్రామంలోని ప్రభుత్వమౌలిక సదుపాయాలు వ్యక్తిగత లబ్ధిదారులను కలిసి సమస్యలు గుర్తించి సమస్యలుప్రధాన్యత క్రమంలో పరిష్కరం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ జలందర్ ఏఎంసి చైర్మెన్ లింగారెడ్డి తెరసపార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్ ప్రధాన కార్యదర్శి మారంపల్లి బాబు ఎంపీడీఓ జనార్దన్ ఎంపీఓ వెంకటేశ్వరరెడ్డి ఎంపీటీసీ సంతోషి ఉపసర్పంచ్ తిరుపతి కార్యదర్శి మహేశ్ సమస్త అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేముల ఆంజనేయులు లక్ష్మీ పెళ్లిరోజు వేడుకలు

మధిర మార్చి 26 ప్రజా పాలన ప్రతినిధి : మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో.. వేముల ఆంజనేయులు లక్ష్మీ గార్ల పెళ్లిరోజు వేడుకలు మధిర చెరువు దగ్గర ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి చల్లా సత్యనారాయణ మేళం శ్రీనివాస్ యాదవ్ శ్రీధర్ చెరుకూరి కృష్ణారావు జంగా శ్రీనివాస్ రెడ్డి ఆదం రాము శ్యాము మా చర్ల శ్రీనివాస్ చెరుకూరు శ్రీను చెరుకూరు సురేష్ పావులూరి నవీను గోపీనాథ్ నల్లమల్ల గోపి తిరువీధుల బ్రదర్స్ చా వా అప్పారావు దాచేపల్లి కృష్ణ బ్రహ్మయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు
మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం.
దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ
తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు
స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై
ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

కడమంచి నారాయణ దాస్	-	చేవెళ్ల	-	9849526878
డి. వరప్రసాద్	-	తెల్లాపూర్	-	9553999990
గణేష్	-	బాలాపూర్	-	7993047109
నరోత్తమ్‌రెడ్డి	-	మేడిపల్లి	-	9346970159
వెంకటచారి	-	మందమర్రి	-	9440868581
పి. లక్ష్మీనారాయణ గౌడ్	-	కొల్చారం	-	9912532909
వెంకటస్వామి	-	మంచిర్యాల	-	9515048103
టి. సురేష్‌చారి	-	ఆసిఫాబాద్	-	9000983108
అన్వర్ బాషా	-	కుత్బుల్లాపూర్	-	7993047109
కళ్యాణ్ సి.ఎం.	-	కూకట్‌పల్లి	-	7842672389
ఎం. గైబులు	-	వికారాబాద్	-	9704570475
శైలజ	-	శేర్లింగంపల్లి	-	8919627871
సత్య కిషోర్	-	సిద్దిపేట	-	6309723472

నన్ను బలి పశువును చేశారు : వాజే

ముంబై, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) : మహారాష్ట్ర రాజకీయాల్లో హీట్ పుట్టించింది పోలీసు అధికారి సచిన్ వాజ్ ఎపిసోడ్.. అయితే, తనను బలిపశువును చేశారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సస్పెండ్ అయిన ఈ పోలీసు అధికారి.. ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ నివాసం వద్ద బాంబులతో పట్టుబడిన వ్యాన్ కేసులో ఇప్పటికే ఆయనను ఎన్ఐఏ అరెస్ట్ చేయగా.. ఏప్రిల్ 3వ తేదీ వరకు కస్టడీకి అప్పగించింది ప్రత్యేక న్యాయస్థానం. వాజ్ నివాసం నుంచి లెక్కలో లేని 62 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్యేక కోర్టుకు తెలిపింది ఎన్ఐఏ. పోలీసు అధికారిగా తనకు కేటాయించిన 30 బుల్లెట్లలో 25 గుర్తించగా.. మరో ఐదు గుర్తించలేనివిగా ఉన్నాయని స్పష్టం చేసింది.. మరోవైపు.. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించిన సచిన్ వాజ్.. నన్ను బలిపశువుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసును తాను కేవలం ఒకటిన్నర రోజులు మాత్రమే పర్యవేక్షించానన్న ఆయన.. తాను చేయగలిగినదంతా చేశాను.. నేను మాత్రమే కాదు క్రైమ్ బ్రాంచ్ అధికారులు అందరూ తమ వంతు కృషి చేశారని.. కానీ, ఈ కేసులో అకస్మాత్తుగా మార్పులు చోటు చేసుకున్నాయని.. మార్చి 13వ తేదీన తానే స్వయంగా ఎన్ఐఏకు వెళ్లానని.. అక్కడే నన్ను అరెస్టు చేసినట్టు కోర్టులో తన గోడును వెల్లబోసుకున్నట్టుగా తెలుస్తోంది. తనను మళ్లీ పోలీసు కస్టడీకి పంపవద్దని ఆయన లిఖితపూర్వకంగా కోర్టుకు కోరినట్టు తెలిపారు. కాగా, సచిన్ వాజ్ రిమాండ్ ఇవాల్టితో ముగిసిన పోగా.. కోర్టులో ప్రవేశపెట్టారు అధికారులు.. మళ్లీ కస్టడీకి అప్పగించాలని కోర్టుకు విన్నవించారు.. దర్యాప్తు సంస్థతో అంగీకరించిన కోర్టు.. ఏప్రిల్ 3వ తేదీ వరకు కస్టడీ మంజూరు చేసింది. అయితే, అంబానీ ఇంటి దగ్గర పేలుడు పదార్థాలు దొరికిన ఎస్‌యూవీని కలిగి ఉన్న మన్సుఖ్ హిరాన్‌తో సంబంధాలున్నందుకు సచిన్ వాజ్‌ను అరెస్టు చేశారు. ఫిబ్రవరి 17 న ఇద్దరూ కలుసుకున్నట్లు తమకు ఆధారాలు దొరికాయని దర్యాప్తు చేస్తున్న అధికారులు చెబుతున్నారు. హిరాన్ వాజ్ కీలను వాహనం యొక్క కీలను అప్పగించినప్పుడు అతను దొంగిలించబడ్డాడు. దర్యాప్తు చేస్తున్న యాంటీ టెర్రర్ స్క్వాడ్ చేత మన్సుఖ్ హిరాన్ మరణానికి వాజ్ ప్రమేయం ఉందని అనుమానిస్తున్నారు. సచిన్ వేజ్ సాక్ష్యాలను నాశనం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించింది ఎన్ఐఏ.. కానీ, నేను ఇప్పటివరకు దర్యాప్తులో సహకరించాను. నన్ను మళ్ళీ పోలీసు కస్టడీకి పంపవద్దు సచిన్ వాజ్ కోర్టుకు విన్నవించుకున్నా.. మరోసారి కస్టడీకి అప్పగించింది

మాజీ మంత్రి నియోజకవర్గం మార్పు..?

గుంటూరు, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) : ఏపీ హోం మంత్రి మేకతోటి సుచరిత సొంత నియోజకవర్గం గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. ప్రత్తిపాడులో టీడీపీకి గత రెండు దశాబ్దాలుగా సమీకరణలు కలిసి రావడం లేదు. ఇక్కడ పార్టీ తరపున గెలిచిన వాళ్లు ఇతర పార్టీల్లోకి జంప్ అయిపోతున్నారు. 2004 వరకు ఇక్కడ పార్టీని నడిపించిన మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య వైసీపీలోకి వెళ్లి తిరిగి పార్టీలోకి వచ్చారు. ఆయన ఓసీ నేత అయినా ప్రస్తుతం పార్టీకి ఎవ్వరూ దిక్కులేక నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కంటిన్యూ అవుతున్నారు. 2009, 2012 ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన కందుకూరు వీరయ్య పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని పార్టీకి దూరంగా ఉంచారు. 2014లో పోటీ చేసి ఏకంగా మంత్రి అయిన రావెల కిషోర్‌బాబుపై కూడా మంత్రిగా ఉండగానే పార్టీలో తీవ్ర వ్యతిరేకత వచ్చేసింది. ఆ తర్వాత ఆయన వయా జనసేన టు బీజేపీలోకి వెళ్లిపోయారు. గత ఎన్నికలకు ముందు ఎన్నో ఆశలతో అప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్‌కు సీటు ఇవ్వగా ఆయన ఎన్నికల్లో ఓడిన వెంటనే ఎమ్మెల్సీ వదులుకుని మరీ వైసీపీకి జంప్ కొట్టేశారు. మళ్లీ టీడీపీ అనాథ అయిపోవడంతో చంద్రబాబు రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్న మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్యకు పార్టీ పగ్గాలు ఇచ్చారు. ఆయన ఆధ్వర్యంలోనే పార్టీ ఇక్కడ స్థానిక ఎన్నికలు ఎదుర్కొంది. ఇదిలా ఉంటే ప్రత్తిపాడు నుంచి ప్రస్తుతం హోం మంత్రి సుచరిత ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమె దశాబ్దంన్నర కాలంగా కాంగ్రెస్, ఆ తర్వాత వైసీపీలో చక్రం తిప్పుతున్నారు. గుంటూరు నగరాన్ని ఆనుకుని ఉన్న ఈ నియోజకవర్గం ఒకప్పుడు టీడీపీకి కంచుకోట. అయితే ఇప్పుడు పార్టీని నడిపించే నాథుడు లేక డీలా పడడంతో చంద్రబాబు / జిల్లా పార్టీ పెద్దలు ఇక్కడ పార్టీ పగ్గాలు మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబుకు అప్పగించాలని చూస్తున్నారు. ఆనంద్‌బాబు గుంటూరు వాసే? ఆయన గతంలో నగరంలో కార్పొరేటర్‌గా కూడా గెలిచారు. 2009 ఎన్నికల్లోనే ఆయనకు ప్రత్తిపాడు ఇవ్వాలనుకున్నా ఆయన రాజకీయ గురువు ఆలపాటి రాజా చక్రం తిప్పడంతో ఆయనకు వేమూరు సీటు ఇచ్చారు. అక్కడ రెండు సార్లు గెలిచిన ఆనంద్‌బాబు గత ఎన్నికల్లో ఓడిపోయారు. గుంటూరులో ఉంటోన్న ఆయనకు వేమూరు చాలా దూరం.. అదే ప్రత్తిపాడులో అయితే గుంటూరు నుంచే రాజకీయం చక్కపెట్టేయవచ్చు. దీంతో పాటు అటు సమీకరణలు? ఇటు హోం మంత్రిని ధీటుగా ఎదుర్కోవాలంటే జిల్లా ఎస్సీ వర్గంలోనే కాకుండా? పార్టీలో మంచి పట్టు ఉండడం.. అటు వివాద రహితుడిగా ఉండడంతో ఆనంద్‌బాబు అయితేనే కరెక్ట్ అని అటు అధిష్టానం, ఇటు జిల్లా నాయకత్వం నిర్ణయానికి వచ్చిందట. వేమూరు నుంచి పోటీకి ఈ సారి చాలా మంది ఆసక్తిగా ఉన్నారు. నిన్నటి వరకు ప్రత్తిపాడులో పార్టీకి బలమైన నేతగా ఉంటారనుకున్న డొక్కా కూడా కండువా మార్చేయడంతో ఇప్పుడు నక్కా ఆనంద్‌బాబుకు ఇక్కడ పార్టీ పగ్గాలు అప్పగించే ఆలోచనలో అధిష్టానం ఉంది. ఇటు ఆయన కూడా ప్రత్తిపాడు పగ్గాలు స్వీకరించేందుకే ఆసక్తితో ఉన్నారని కూడా తెలుస్తోంది. మరి ఆనంద్‌బాబుకు కొత్త నియోజకవర్గంలో రాజకీయం ఎలా కలిసొస్తుందో ? చూడాలి

ఆంధ్రలో.. లోకేష్.. తెలంగాణలో షర్మిల పాదయాత్ర

విజయవాడ, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) : నాలుగు రాష్ట్రాల్లో పాదయాత్రల సీజన్ మళ్లీ మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాజకీయ నేతలకు తమ పార్టీలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఇదో దగ్గరి దారిగా కనిపిస్తోంది. ప్రచారంతో పాటు నాయకుల ఇమేజ్ పెరుగుతుంది. ప్రజల్లో కొంత సానుభూతి ఏర్పడుతుంది. అన్ని ప్రాంతాలను చుట్టి రావడం వల్ల ప్రత్యక్షంగా అక్కడి సమస్యలపై నాయకులకు అవగాహన కలుగుతుంది. అందువల్ల పాదయాత్రలు బహుముఖ ప్రయోజనాలకు కారణమవుతున్నాయి. రాజశేఖర రెడ్డి, చంద్రబాబు, జగన్ లు ఇదే మార్గంలో తమ అధికారానికి బాటలు వేసుకున్నారు. గడచిన రెండు దశాబ్దాల్లో తెలుగు రాష్ట్రాల్లో వీటి ప్రాబల్యం బాగా పెరిగింది. ఇటీవల తీన్మార్ మల్లన్న వంటి సామాన్యుడు పాదయాత్రతో ఎమ్మెల్సీ ఎన్నికలో తన ఇమేజ్ ను అమాంతం పెంచుకుని అధికార పార్టీకి చుక్కలు చూపించారు. వీటన్నిటిని పరిగణనలోకి తీసుకుంటే వచ్చే అయిదారు నెలల కాలవ్యవధిలో ఇద్దరు ప్రముఖ నేతలు అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ లలో పాదయాత్రలకు సన్నాహాలు చేసుకోనున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. రాజన్న రాజ్యం పేరిట తెలంగాణలో కొత్త పార్టీకి శ్రీకారం చుట్టాలనుకుంటున్న షర్మిల తెలంగాణ కేంద్రంగా యాత్రకు శ్రీకారం చుడతారని ప్రచారం సాగుతోంది. మరోవైపు తెలుగుదేశం పార్టీకి పునరుజ్జీవం కల్పించేందుకు లోకేశ్ ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్ర చేయాలనే డిమాండ్ పార్టీ నుంచి వినవచ్చినట్లు తెలుస్తోంది. వీరి ప్రాంతాలు వేరు, కానీ ప్రజలతో అనుబంధం పెంచుకోవడం ద్వారా రాజకీయ ఉత్థానానికి బాటలు వేసుకోవాలనేది అంతిమ లక్ష్యం. షర్మిల పార్టీ వ్యవహారం ఇప్పటికీ అంతుచిక్కని రహస్యం. ఎవరో వెనక ఉండి నడిపిస్తున్నారనే అనుమానం వెన్నాడుతోంది. ఆమె తన పార్టీ ద్వారా ఏం సాధించదలచుకున్నారో రెండు రాష్ట్రాల్లోని నాయకులకు సందేహమే. నిజంగానే తెలంగాణ ఫోకస్ గా పార్టీ నడుపుతారా? లేకపోతే అవకాశాన్ని బట్టి ఆంధ్రకు విస్తరిస్తారా? అనే అనుమానాలూ ఉన్నాయి. ముందుగా ప్రజల్లో యాక్టివ్‌గా ఉండి పొలిటికల్ కసరత్తు చేసేందుకు తెలంగాణ గడ్డను వేదికగా వినియోగించుకుంటున్నారనే భావన వ్యక్తమవుతోంది. వై.ఎస్. అడుగు జాడలకు వ్యతిరేకంగా ఆంధ్రాలో ఏదేని పరిణామం చోటు చేసుకుంటే స్పందిస్తారు. అంతవరకూ తెలంగాణనే తన కార్యక్షేత్రంగా కొనసాగిస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. పూర్తిగా ఆంధ్రాను వదిలేస్తారని ఎవరూ చెప్పడం లేదు. తెలంగాణకు సంబంధించి పెద్దగా రాజకీయ ఆకాంక్షలు, ఆశలు పెట్టుకునే వాతావరణం లేదు. ఏప్రిల్ లో తొలి బహిరంగ సభ నిర్వహించనున్న ఖమ్మం జిల్లాతో పాటు నల్గొండ, హైదరాబాద్; రంగారెడ్డి ప్రాంతాలలో మాత్రమే పార్టీకి కొంత కదలిక వస్తుందని అంచనా. ముఖ్యంగా ఈ నాలుగు జిల్లాల్లో 13 నియోజకవర్గాల్లో కొంత ప్రభావం చూపించగలుగుతారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో బలహీనపడిన స్థితిలో ఉన్న తెలుగుదేశం పార్టీ, షర్మిల పెట్టబోయే పార్టీలు రెండూ ఇంచుమించు ఒకే విధమైన బలాబలాలను కలిగి ఉంటాయని పేర్కొంటున్నారు. ఓవరాల్ గా ఫలితాలను తారుమారు చేయగల స్థాయి రాకపోవచ్చునంటున్నారు. పక్క రాష్ట్రంలో అధికారంలో ఉండి , తెలంగాణలో బలమైన ఇన్ ఫ్లూయన్స్ ఉన్నప్పటికీ జగన్ మోహన్ రెడ్డి తనది కాదని ఈ రాష్ట్రాన్ని వదిలేసుకున్నారు. రాజకీయంగా ఇక్కడ పెద్దగా సాధించేదేమీ లేదనేది ఆయన నమ్మకం. అటువంటి వాతావరణంలో షర్మిల రంగంలోకి దిగి రాజన్న రాజ్యం స్థాపిస్తాననడం ఒక రకంగా మొండితనమే. గతంలో 3,112 కిలోమీటర్ల పాదయాత్ర ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రజల్లో రాజకీయ వేడి రగించిన ఘనత షర్మిలకే దక్కుతుంది. ప్రపంచ చరిత్రలోనే ఒక మహిళ ఇంతటి సుదీర్ఘ పాదయాత్ర చేసిన సంఘటనలు లేవు. అప్పుడు షర్మిల కష్టం వైసీపీకి ఉపయోగపడింది. ఇప్పుడు తన సొంత రాజకీయ భవిష్యత్తు కోసం మరోసారి పాదయాత్ర ద్వారా ప్రజలను పలకరించాలని ఆమె యోచిస్తున్నారు.

వై.ఎస్. అభిమానులందరూ పార్టీ గూటికి చేరేందుకు పాదయాత్రను మించి సాధనం లేదనేది షర్మిల ఆంతరంగికుల వ్యూహం. పార్టీ నిర్మాణానికి ఈచర్య ఉపయోగపడుతుంది. ప్రజా క్షేత్రంలో ప్రదాన పక్షంగా పోటీనిచ్చేందుకు కూడా ఇదే సరైన మార్గమని పరిశీలకులు చెబుతున్నారు. చంద్రబాబు నాయుడి తర్వాత ఎవరన్న ప్రశ్న తలెత్తదు. కానీ రాజకీయ సామర్థ్యం విషయంలో సవాలక్ష సందేహాలు వెన్నాడుతున్నాయి. లోకేశ్ ఇంతవరకూ తనను తాను నిరూపించుకోలేకపోయారు. 2014 ఎన్నికలకు ముందు 2800 కిలోమీటర్ల పాదయాత్ర చేసి చంద్రబాబు రికార్డు సృష్టించారు. పార్టీకి సానుభూతి రావడానికి కారణమయ్యారు. ప్రస్తుతం పార్టీ నిస్తేజమై పోయి కనిపిస్తోంది. నాయకుడిగా కార్యకర్తలలో ముద్ర వేసుకోవడానికి, ప్రజలకు చేరువ కావడానికి తండ్రి తరహాలోనే లోకేశ్ పాదయాత్ర చేపట్టాలని ఇటీవల కొందరు ముఖ్యులు సూచించినట్లు సమాచారం. అయితే ఇది తగిన సమయమేనా? అన్న ప్రశ్న టీడీపీని వెన్నాడుతోంది. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ద్వారా 3,648 కిలోమీటర్ల రికార్డు సాధించారు.

దానిని అధిగమించే విధంగానే ప్రణాళిక ఉండాలనేది మరికొందరి సూచన. తెలంగాణపై టీడీపీకి పూర్తిగా ఆశ చావలేదు. కానీ అక్కడ పాదయాత్ర చేయడం వృథా ప్రయాస అని ఆంధ్రా నాయకులు చెబుతున్నారు. ఒకరాష్ట్రానికే పరిమితం అయితే గరిష్ఠంగా ప్రయోజనముంటుం దంటున్నారు. మొత్తమ్మీద డైలమా కొనసాగుతోంది. మొత్తమ్మీద లోకేశ్ ప్రజల్లోకి వెళ్లాల్సిందేననేది పార్టీలో డిమాండ్. లేకపోతే పార్టీకి వారసుడిగా తనను తాను క్లెయిం చేసుకునే చాన్సు మిస్సవుతారనేది మెజార్టీ అభిప్రాయం.

వరుస భేటీల ఆంతర్యం.. ఏమిటో

విశాఖపట్టణం, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) : ఒక రాజకీయ నాయకుడు సుదీర్ఘమైన ఆలోచన చేస్తేనే మిగిలిన వారు బుర్ర పట్టుకుంటారు. అలాంటిది ఒకరికి ముగ్గురు అన్నట్లుగా ఒక చోట చేరి మంతనాలను జరిపారూ అంటే అందులో కీలకమైన విషయాలే ప్రస్తావనకు వచ్చి ఉంటాయనుకోవాలి. సరిగ్గా ఈ సందేహమే ఇపుడు వైసీపీ పెద్దలను కూడా అసలు స్థిమితంగా ఉండనీయడంలేదు. విశాఖలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వైసీపీకి కంట్లో నలుసుగా మారుతున్నారు. గంటా శ్రీనివాసరావు ఇపుడు సొంత రాజకీయానికి తెర తీశారు. అటు వైసీపీ, ఇటు టీడీపీలకు సమాన దూరం పాటిస్తూ ఆయన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కావడం మీద భావసారూప్యం కలిగిన వారిని కూడగడుతున్నారు. మరో వైపు హఠాత్తుగా హైదరాబాద్ వెళ్ళి మరీ తెలంగాణా మంత్రి కేటీఆర్ ని విశాఖకు ఆహ్వానించారు. ఇక ఏపీలో కొందరు ప్రముఖ నేతలతో కూడా ఆయన చర్చలు జరుపుతున్నారు. దాంతో ఆయన మీద వైసీపీ ఎంపీ విజయ్సాయిరెడ్డి ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. విశాఖ స్టీల్ ఉద్యమానికి గంటలు కట్టి సొంత రాజకీయాన్ని గంటా శ్రీనివాసరావు చూసుకుంటున్నారు అంటూ హాట్ కామెంట్స్ చేశారు. విశాఖలో భూ గంట మోగించినది ఎవరో అందరికీ తెలుసు అంటూ ఆయన అనుచరుల భూ కబ్జా భాగోతాలను తెర మీదకు తెచ్చారు. ఇక గత ఎన్నికల్లో ఓటమి పాలు అయిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఇపుడు మళ్ళీ యాక్టివ్ కావడం కూడా వైసీపీని కలవరపెడుతోంది. దాదాపుగా రెండు లక్షల డెబ్బై అయిదు వేల ఓట్లను విశాఖ లోక్ సభ ఎన్నికల్లో కైవశం చేసుకున్న జేడీ వచ్చే ఎన్నికల్లో పోటీకి రెడీ అంటున్నారు. దానికిగానూ ఆయన కార్యక్షేత్రాన్ని విశాఖగా ఎంచుకున్నారు. ఆయన కూడా విశాఖలోనే మకాం వేసి మరీ పొలిటికల్ గా యాక్టివ్ అయ్యారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మీద జేడీ కూడా ఉద్యమిస్తున్నారు. ఇపుడు ఆయన గంటా శ్రీనివాసరావు తో తరచూ భేటీలు వేయడంతో వైసీపీలో అసహనం పెరుగుతోందా అన్న చర్చ వస్తోంది. ఈ క్రమంలో మళ్ళీ జేడీ మీద కూడా వైసీపీ విమర్శలు స్టార్ట్ చేసింది. ఆయన పదవిలో ఉన్నపుడు అధికారంలో ఉన్న వారికి ఊడిగం చేసి ఇపుడు మాత్రం వివేకానందుడి మాదిరిగా నీతులు చెబుతున్నారు, ఆయన స్టీల్ ప్లాంట్ ని ఉద్ధరించేది ఏంటి అంటూ విజయసాయిరెడ్డి ఘాటైన వ్యాఖ్యలే చేశారు. వీరికి తోడు అన్నట్లుగా మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా విశాఖలో ప్రత్యక్షం అయ్యారు. ఆయన ఇపుడు వైసీపీని జగన్ ని గట్టిగానే టార్గెట్ చేస్తున్నారు. గంటా శ్రీనివాసరావు తో భేటీ అయ్యారు. మరి ఈ ముగ్గురి మంతనాలు ఏంటి, వేరి ఆలోచన లు ఏంటి అన్నది తెలియకనే వైసీపీ విలవిలలాడుతోంది అంటున్నారు. మొత్తానికి విశాఖలో చక్రం తిప్పుతున్న విజయసాయిరెడ్డికి గంటా మార్క్ పాలిటిక్స్ కానీ జేడీ యాక్టివ్ కావడం కానీ నచ్చడంలేదు అంటున్నారు. చూడాలి మరి ఈ పరిణామాలు ఏ వైపునకు దారితీస్తాయో.

కనగరాజు గుర్తుకు రాలేదా

విజయవాడ, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) : ఏపీ ప్రభుత్వం కొత్త ఎస్ఈసీ కోసం ముగ్గురు విశ్రాంత అధికారుల పేర్లను గవర్నర్‌కు పంపింది. ఈ పేర్లు చూసిన వారంతా షాక్ అయ్యారు. జగన్ గతేడాది స్థానిక సంస్థల ఎన్నికల వివాదం జరిగినప్పుడు అప్పుడు ఎన్నికల అధికారిగా ఉన్న నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌ను తొలగించి తమిళనాడుకు చెందిన జస్టిస్ కనగరాజ్‌ను ఏపీ ఎన్నికల అధికారిగా నియమించారు. ఈ నియామకమే పెద్ద సంచలనం. క్రిస్టియన్ అని కనగరాజ్‌పై విపక్షాలు విమర్శలు చేసినా? ఎస్సీ వర్గానికి చెందిన ఆయనకు కీలకమైన పోస్టు కట్టబెట్టడం విపక్షాలకు నచ్చకే ఆయనపై విమర్శలు చేస్తున్నారంటూ ప్రతిపక్షాలకు ప్రభుత్వం ధీటుగా కౌంటర్లు ఇచ్చింది. అయితే ఈ పోరులో నిమ్మగడ్డ సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో ఆయనకు అనుకూలంగా తీర్పు రావడంతో కనగరాజ్ ఎన్నికల అధికారి పదవి మూడునాళ్ల ముచ్చటే అయ్యింది. ఈ నెల 31 నిమ్మగడ్డ పదవీ విరమణ చేస్తుండడంతో కొత్త ఎన్నికల అధికారిగా ఎవరు వస్తారన్నది సస్పెన్స్‌గానే ఉంది. ప్రభుత్వం మాత్రం గవర్నర్‌కు పంపిన పేర్లలో కనగరాజ్ పేరు లేదు. కనగరాజ్ ను గతేడాది తన అవసరానికి వాడుకున్న జగన్ ఇప్పుడు మాత్రం పూర్తిగా పక్కన పెట్టేయడంపై విస్మయం వ్యక్తమవుతోంది. మరోవైపు మాత్రం సాహ్నీ లేదా శామ్యూల్ వైపు జగన్ మొగ్గు చూపుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. గతేడాది కనగరాజ్‌ను ఆఘమేఘాల మీద తీసుకువచ్చి పదవిలో కూర్చోపెట్టినా ఆయన ముచ్చట తీరకుండానే తిగిపోవాల్సి వచ్చింది. అప్పుడే కనగరాజ్‌కు జగన్ తర్వాత న్యాయం చేస్తారనుకున్నా? ఇప్పుడు కనీసం ఆయన పేరును కూడా ప్రపోజల్స్‌లోకి కూడా తీసుకోకపోవడం షాకే అనుకోవాలి. నిమ్మగడ్డను తొలగించేముందు ఆర్డినెన్స్ తెచ్చిన జగన్ ఆ టైంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎస్ఈసీగా విశ్రాంత అధికారులను నియమిస్తే అప్పటి వరకు వారు రాజకీయ నాయకుల దగ్గర పని చేసి ఉన్న క్రమంలో వారు ఆ నేతల మాటలే వింటారని చెప్పారు. అదే న్యాయమూర్తిని నియమిస్తే అలాంటి పక్షపాతాలకు తావు ఉండదని జగన్ చెప్పారు. అయితే యేడాదికే జగన్ అటు తన అవసరానికి వాడుకున్న కనగరాజ్‌ను మర్చిపోయారు.. ఇటు తాను అన్న మాటను కూడా మర్చిపోయి.. తిరిగి విశ్రాంత అధికారి వైపే మొగ్గు చూపుతున్నారు. నిన్నమొన్నటి వరకు పదవుల్లో పనిచేసి రిటైర్ అయిన వారు.. ఆరోపణలు ఎదుర్కొంటోన్న వారిని జగన్ ఇప్పుడు ఎస్ఈసీగా నియమించడంలో ఆంతర్యం ఏంటన్న ప్రశ్నలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. జగన్ చెప్పే మాటలకు? చేసే పనులకు చాలా తేడా ఉందనే ఆయన చర్యల ద్వారా అర్థమవుతున్నాయి. ఎంతో వివాదం రేపిన శాసనమండలి రద్దు విషయంలోనే కాదు? అటు ప్రత్యేక హోదా విషయంలోనూ జగన్ ముందు చేసిన హడావిడిని పూర్తిగా మర్చిపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే జగన్ మాట మీద నిలబడే డైలాగ్‌కు ఎసరు రావడం

ప్రివిలేజ్ నోట్‌తో... నిమ్మగడ్డ కు కోపం

విజయవాడ, మార్చి 26, (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహించకపోవడానికి అనేక కారణాలు కన్పిస్తున్నాయి. ఆయన కరోనా వైరస్ తీవ్రంగా ఉన్న రోజుల్లోనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకపోయినా పట్టుబట్టి న్యాయస్థానం ఆదేశాలతో నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎన్నికలను నిర్వహించారు. తొలి షెడ్యూల్ కూడా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పక్కన పెట్టి పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం అప్పట్లో చర్చనీయాంశమైంది. నిజానికి నిమ్మగడ్డ రమేష్ కుమార్ మున్సిపల్ ఎన్నికల తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తమయ్యారు. ఈ మేరకు అధికారులతో సమీక్ష కూడా నిర్వహించారు. కానీ వరసగా జరిపిన ఎన్నికల్లో అధికార వైసీపీ అఖండ విజయం సాధించడం, ప్రజలు ఏకపక్షంగా తీర్పు చెప్పడం కూడా నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో వెనకడుగు వేయడానికి కారణమయింది. మరోవైపు ప్రివిలేజ్ కమిటీ నోటీసులు కూడా నిమ్మగడ్డ రమేష్ కుమార్ ను ఇబ్బంది పెట్టాయని అంటారు. తనను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని నిమ్మగడ్డ రమేష్ కుమార్ భావించారు. ఇక ప్రభుత్వంతో తనకు పడదని భావించిన నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఈ ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. నిజానికి ఇన్ని ఎన్నికలను నిర్వహించిన నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించడం పెద్ద కష్టమేమీ కాదు. కేవలం ఆరు రోజుల ప్రక్రియ మాత్రమే ఉంది. అయినా నిమ్మగడ్డ రమేష్ కుమార్ వెనక్కు తగ్గడానికి ప్రభుత్వంతో పేచీ పెట్టుకోవడం ఈ సమయంలో ఎందుకని ఆయన భావించారంటారు. పైగా ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేస్తుండటంతో తనకెందుకొచ్చిన ఇబ్బంది అని నిమ్మగడ్డ రమేష్ కుమార్ భావించారు. పైగా టీడీపీ, జనసేన వంటి పార్టీలు కూడా నిమ్మగడ్డ రమేష్ కుమార్ పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయడానికి ఇష్టపడలేదు.

మెగాస్టార్ మూవీ ప్రేక్షకులను మెప్పించిందా..?

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన లేటెస్ట్ పొలిటికల్ థ్రిల్లర్ "వన్". సంతోష్ విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి బాబీ మరియు సంజయ్ కలిసి స్టోరీ అందించారు. ఇచ్చాయిస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఆర్. శ్రీలక్ష్మి ఈ సినిమాని నిర్మించారు. ఇందులో మురళీ గోపి - జగదీష్ - అలెన్సియర్ లే లోపేజ్ - సుధీర్ కరమణ తదితరులు ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. మమ్ముట్టి కేరళ ముఖ్యమంత్రిగా కనిపించిన 'వన్' సినిమా ఈరోజు శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'వన్' సినిమా ట్రైలర్ లో మమ్ముట్టి గెటప్ ఆయన పలికిన పవర్ ఫుల్ డైలాగ్స్ సినిమాపై ఆసక్తిని కలిగించాయి. ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయాల్లో అడుగుపెట్టిన ఒక సాధారణ వ్యక్తి ముఖ్యమంత్రిగా ఎదిగే క్రమంలో ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు.. సీఎం అయ్యాక అతనికి ఎదురైన

DIRECTED BY
SANTHOSH VISWANATH
WRITTEN BY
PRODUCED BY

రాజకీయ సవాళ్ళు ఏంటి.. ప్రతిపక్షాల కుట్రలను తట్టుకుని తను అనుకున్న లక్ష్యాన్ని ఎలా సాధించడానేది ఈ చిత్ర కథ. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన 'వన్' సినిమా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన తెచ్చుకుంది. ఇటీవలే 'ప్రీస్ట్' సినిమాతో సక్సెస్ అందుకున్న మమ్ముట్టి 'వన్' లో కూడా తన పాత్రకు న్యాయం చేసారని.. సినిమా మొత్తం తన భుజాలపై వేసుకుని నడిపించారని అంటున్నారు. అయితే కథగా చెప్పుకోడానికి బాగున్నా కథనం మరీ వీక్ గా ఉందని కామెంట్స్ వచ్చాయి. ఫస్ట్ హాఫ్ పూర్తిగా నిరాశ పరచగా.. సెకండ్ హాఫ్ లో అక్కడక్కడా ఓకే అనిపించిందని.. క్లైమాక్స్ మాత్రం బాగుందని టాక్ వచ్చింది. ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం సమకూర్చగా.. వైడీ సోమ సుందరమ్ సినిమాటోగ్రఫీ అందించారు. మొత్తం మీద మెగాస్టార్ మమ్ముట్టి 'వన్' చిత్రానికి యావరేజ్ రిపోర్ట్స్ వచ్చాయని అర్థం అవుతోంది.

కవ్వించి హత్యలు చేసే కిలేడీ పాత్రలో..?

మత్తు కళ్లతో చిత్తు చేయడం కొందరికి హ్యాబిట్. ఈ విషయంలో ఆరితేరిపోయిన ఈ బ్యూటీ ఎవరో పరిచయం చేయాల్సిన అవసరమే లేదు. అందాల రాశీ ఖన్నా కిల్లింగ్ ఫోటోషూట్లు యువతరంలోకి సునామీ స్పీడ్ తో దూసుకుపోతున్నాయి. ఆరబోతలో రాశీ ఎక్కడా తగ్గకపోవడంతో.. ఓ రేంజులోనే వైరల్ అవుతున్నాయి. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ తో అభిమానులకు టచ్ లోకి వచ్చింది రాశీ. ఈ ఫోటోలకు ఆసక్తికర క్యాప్షన్‌ని ఇచ్చింది. మరో రోజు. మరొక హత్య.. లిక్స్! అంటూ మత్తు కళ్లతో అగ్గి రాజేసింది. BetweenTheShots పేరుతో షేర్ చేసిన ఈ ఫోటో వైరల్ గా మారింది. రాశీ ప్రస్తుతం ఫ్యామిలీ మ్యాన్ దర్శకులు రాజ్ అండ్ డీకే రూపొందిస్తున్న తాజా వెబ్ సిరీస్ లో నటిస్తోంది. ఈ సిరీస్ లో రాశీ కిల్లర్ పాత్రలో నటిస్తోందని తను ఇచ్చిన హింట్ ని బట్టి అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర కెరీర్ మ్యాటర్ కి వస్తే... రాశి ఖన్నా వరుస సినిమాలతో బిజీగా ఉంది. తుగ్లక్ దర్బార్- అరణ్మనై 3- మేథావి లాంటి తమిళ చిత్రాలు సహా మలయాళంలో భ్రమం అనే

చిత్రంలో నటించింది. తెలుగులో గోపిచంద్ తో పక్కా కమర్షియల్ చిత్రంలో నటిస్తోంది.

'కె3 కోటికొక్కడు'గా కిచ్చా సుదీప్

కన్నడ సూపర్ స్టార్ కిచ్చా సుదీప్, మడోన్నా సెబ్‌స్టియన్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'కోటిగోబ్బ 3'. శ్రద్దా దాస్ కీలక పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని కన్నడలో అత్యధిక బడ్జెట్‌లో ఎమ్.బి. బాబు నిర్మించారు. శివ కార్తీక్ దర్శకత్వం వహించగా.. అర్జున్ జన్య సంగీతం అందించారు. ఇప్పటికే కన్నడలో రిలీజ్ అయిన టీజర్, సాంగ్స్ సూపర్ హిట్ అవడంతో సినిమాపై భారీ అంచనాలను నెలకొని ఉన్నాయి. ఈ చిత్ర తెలుగు డబ్బింగ్ రైట్స్, ఓవర్సీస్ రైట్స్ శ్రేయస్ మీడియా అనుసంధానిత సంస్థ గుడ్ సినిమా గ్రూప్ ఫ్యాన్సీ అమౌంట్‌కు దక్కించుకుంది. అంతే కాదు ఈ చిత్రానికి తెలుగు టైటిల్‌గా 'కె3 కోటికొక్కడు' అని కూడా ఆ సంస్థ ఖరారు చేసింది. చిత్ర ఫస్ట్ లుక్‌ని శుక్రవారం విడుదల చేశారు.

ట్రైలర్‌కి ముందే పవన్‌ని అలా బుక్ చేశాడట!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన వకీల్ సాబ్ ఏప్రిల్ 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. కానీ ఇప్పటివరకూ పవన్ మీడియా ముందుకు రాకపోవడమే ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవలే డబ్బింగ్ కూడా పూర్తి చేసేసిన పవన్ మునుముందు ప్రీరిలీజ్ వేడుకలో సందడి చేయనున్నారు. కానీ.. మీడియాతో పర్సనల్ ఇంటరాక్షన్స్ ఉంటాయా? అంటే అందుకు సమాధానం లేదు. దీంతో నిర్మాత దిల్ రాజు తెలివిగా ఆయనను లాక్ చేసి ఇంటర్వ్యూ కూడా ప్రిపేర్ చేసేశారని తెలిసింది. అలా డబ్బింగ్ మూడ్ లో ఉన్న పవన్ వద్దకే యాంకర్ ని రప్పించి చకచకా గంటలో ఇంటర్వ్యూ తీసేసుకున్నారట. బహుశా వకీల్ సాబ్ రిలీజ్ ముందు అన్ని మీడియాలకు ఈ ఇంటర్వ్యూనే రాజు బృందం అందిస్తుంది. అయినా పవన్ మూడ్ ని అర్థం చేసుకుని తెలివిగా ఇంటర్వ్యూ లాక్కున్న నిర్మాతగా రాజుగారి ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేం! అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయ్. గంట నిడివితో ఇంటర్వ్యూని ఎడిట్ చేసి సినిమా విజువల్స్ తో ఫైనల్ ప్రొడక్ట్ ప్రిపేర్ చేయాల్సి ఉంటుంది. ట్రైలర్ లాంచ్ కి మూడు రోజుల సమయం ఉంది. ఆ తర్వాత ప్రీరిలీజ్ వేడుకను కొద్ది పాటి గ్యాప్ తో భారీగా ప్లాన్ చేశారు. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ పింక్ కి రీమక్ గా వస్తున్న ఈ చిత్రంతో బ్లాక్ బస్టర్ కొట్టడమే ధ్యేయంగా పవన్ డెడికేటెడ్ గా పని చేసిన సంగతి తెలిసిందే. ఆదిత్య శ్రీరామ్ దర్శకత్వంలో దిల్ రాజు - బోనీకపూర్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

SRI VENKATESWARA CREATIONS
IN ASSOCIATION WITH
BAYVIEW PROJECTS
BONEY KAPOOR
PRESENTS
CRIMINAL LAW
POWER STAR AS
వకీల్ సాబ్
PRODUCED BY
RAJU - SHIRISH
DIRECTED BY
SRIRAM VENU
CO PRODUCER HARSHITH REDDY MUSIC THAMAN S DOP P S VINOD PRODUCTION DESIGN RAJEEVAN
EDITOR PRAWIN PUDI DIALOGUE THIRU LYRICS RAMAJOGAYYA SASTRY ACTION RAVI VERMA
LINE PRODUCER ZABEER VFX SUPERVISOR YUGANDHAR T

వేల కోట్ల స్కామ్‌స్టర్‌గా నాగార్జున?

కింగ్ నాగార్జున ప్రస్తుతం వైల్డ్ డాగ్ రిలీజ్ ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. తదుపరి ఆయన అతిథి పాత్ర పోషించిన పాన్ ఇండియా మూవీ బ్రహ్మాస్త్ర కూడా రిలీజ్ కి సిద్ధమవుతోంది. మరోవైపు కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో బంగార్రాజు చిత్రాన్ని ప్రారంభించేందుకు నాగ్ సిద్ధమవుతున్నారు. ఇంత బిజీ షెడ్యూల్ నడుమ కింగ్ నాగార్జున ఓ పాపులర్ వెబ్ సిరీస్ సీక్వెల్లో నటించే ఆలోచన చేస్తున్నారని కథనాలొస్తున్నాయి. తనకు ఓ వెబ్ సిరీస్ లో నటించాలనుందని నాగార్జున ప్రకటించగానే రకరకాల రూమర్లు పుట్టుకొస్తున్నాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. స్కామ్ 1992 వెబ్ సిరీస్ పై ప్రశంసలు కురిపించారు. భారతీయ ల్లో బెస్ట్ సిరీస్ ఇది. బాగా లైక్ చేశాను. 1990 లలో హర్షద్ మెహతా కథను తెరపై చిత్రీకరించిన విధానం నచ్చింది. ప్రస్తుతం వెబ్ సిరీస్ కోసం చర్చలు జరుపుతున్నాను అని నాగ్ అన్నారు. స్కామ్ 1992 దర్శకుడు హన్సాల్ మెహతా నాగ్ ప్రశంసలకు సంతోషించారు. నాగ్ వీడియోను ఉటంకిస్తూ.. హన్సాల్ ట్వీట్ చేశారు. ఇది నాకు గొప్ప ప్రశంస. నాగ్ సర్ చ స్కామ్ 1992 పై మాట్లాడారు.. డ్యూడ్! అంటూ ట్వీట్ చేశారు. హన్సాల్ ప్రస్తుతం స్కామ్ 1992 సీక్వెల్ కథాంశాన్ని రెడీ చేస్తున్నారు. ఈ సీక్వెల్ కి స్కామ్ స్కామ్ 2002: ది క్యూరియస్ కేస్ ఆఫ్ అబ్దుల్ కరీం తెల్గి అనే టైటిల్ నిర్ణయించారు. వేల కోట్ల పోస్టల్ స్టాంప్స్ కుంభకోణానికి పాల్పడి అరెస్టయిన తెల్గి జీవితంపై సిరీస్ ఇది. రూ.9000 జీతానికి పని చేసిన ఓ యువకుడు 1.4 బిలియన్ డాలర్ల (100 బిలియన్లు) స్కామ్ ఎలా చేశాడన్నదే ఈ సినిమా కథాంశం. ఈ సిరీస్ లో ప్రధాన పాత్రధారిగా నాగార్జున నటిస్తారా? అన్నది వేచి చూడాలి. వెబ్ సిరీస్ లో నటించేందుకు చర్చలు జరుపుతున్నానని నాగ్ ప్రకటించారు కాబట్టి ఆయన స్కామ్ 1992 సీక్వెల్లో నటిస్తారన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి.. అయితే దీనిని ఆయన స్వయంగా ధృవీకరించాల్సి ఉంటుంది.



క్లీవేజ్ షోతో.. రెచ్చగొడుతున్న ప్రభాస్ హీరోయిన్!

ప్రిన్స్ మహేష్ బాబు సరసన 1 నేనొక్కడినే చిత్రంతో టాలీవుడ్ రంగ ప్రవేశం చేసింది నార్త్ బ్యూటీ కృతి సనన్. ఆ తర్వాత అక్కినేని వారబ్బాయి నాగచైతన్యతో కలిసి దోచుకునే ఆటలాడింది. కానీ.. 'దోచెయ్' సినిమాతోనూ తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకోలేకపోయింది. దీంతో.. రిటర్న్ టూ బాలీవుడ్ అంటూ ముంబై బాటపట్టింది. అక్కడ మాత్రం అమ్మడి లక్ మారిపోయింది. షారూక్ అక్షయ్ వంటి టాప్ స్టార్ లతో సినిమాలు చేస్తూ జెండా ఎగరేసింది. తాజాగా.. రెబల్ స్టార్ ప్రభాస్ - దర్శకుడు ఓం రౌత్ కాంబోలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఆదిపురుష్'లో సీత పాత్రలో నటిస్తోంది. అయితే.. సినిమాల్లో ఎంత బిజీ అయినా.. సోషల్ మీడియాకు డిస్టెన్స్ మాత్రం పాటించేది లేదంటోంది కృతి. అంతేకాదు.. గ్లామర్ డోస్ కూడా తగ్గించే ప్రసక్తే లేదంటోంది. లేటెస్ట్ గా ఇన్ స్టా గ్రామ్ లో పోస్టు చేసిన ఈ అమ్మడి హాట్ పిక్ యూత్ మతిపోగొట్టేస్తోంది. తడి అందాలతో ఎద పొంగులను కూడా ఆరబెట్టుకుంటున్న ఈ చిత్రం.. సోషల్ మీడియాలో మంటలు పుట్టిస్తోంది.

డీకంపెనీ బ్యూటీ దిమ్మతిరిగే ట్రీట్

నైనా గంగూలీ .. ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు. ఆర్జీవీ డిస్కవరీగా సుపరిచితమైన ఈ బ్యూటీ వంగవీటి సినిమాలో రత్నకుమారి పాత్రలో పద్ధతిగా కనిపించింది. అదొక్కటే చివరి ట్రెడిషనల్ రోల్. ఆ తర్వాత ఆవిడ ఈవిడేనా? అనేంతగా చెలరేగి రొటీన్ కి భిన్నంగా గ్లామరస్ పాత్రలతో అగ్గి రాజేస్తోంది. చరిత్రహీన్ అనే వెబ్ సిరీస్ ఫ్రాంఛైజీ నాయికగానూ నైనా కొనసాగుతోంది. ఆర్జీవీ రూపొందించిన బ్యూటిఫుల్ చిత్రంలో కాకలు పుట్టించే రేంజులో చెలరేగింది. ఆర్జీవీకే చెందిన డీకంపెనీ రూపొందించిన డేంజరస్ అనే మూవీలోనే లెస్బియన్ గా నటిస్తోంది. జోహార్ అనే వేరొక మూవీలోనూ నాయిక. అయితే ఇటీవల క్రైసిస్ వల్ల నైనా నటించిన సినిమాలేవీ రిలీజ్ కి రావడం లేదు. ఆ క్రమంలోనే వరుస ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. ఇంతకుముందు సాటి నాయికతో లెస్బియన్ లిప్ లాక్ కి రెడీ అయ్యింది. ఆ ఫోటోలు వైరల్ అయ్యాయి. తాజాగా కెరీర్ బెస్ట్ హాటెస్ట్ ఫోటోషూట్ తో మరోసారి నైనా విరుచుకుపడింది. నెవ్వర్ బిఫోర్ అన్నంతగా చెలరేగి కొత్త లుక్ తో అభిమానులకు ఇన్ స్టా వేదికగా ట్రీటిచ్చింది నైనా. న్యూ డే .. న్యూ షూట్! ఆర్జీవీ జూమిన్ టీమ్ కి థాంక్యూ.. నా లుక్ తో నేను ప్రేమలో పడ్డాను!! అంటూ వేడెక్కించే ఫోటోలకు తగ్గట్టే ఆసక్తికర వ్యాఖ్యను జోడించింది. ప్రస్తుతం యువతరంలో నైనా ఫోటోలు అంతకంతకు హీట్ పెంచేస్తున్నాయి. అభిమానులు వీటిని వైరల్ గా షేర్ చేస్తున్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371,
94400 53858, 93473 50692,8008840506,
9440077239, 7798832998, 76600 27678.
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road,
Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989